


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 11 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 355 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మాతృ భాష పరిరక్షణకు అందరం కృషి చేయాలి

సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ



• 2లో

# గతంలోలా కాదు

## ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలోని ఉద్యోగులు సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో ఉద్యోగ – ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్‌బాబు, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాంలతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
టీజీవో, టీఎన్జీవో సంఘాల ప్రతినిధులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ సంఘాల నేతలు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు సంబంధించిన మల్టీ జోన్, స్పౌస్ సమస్యలు, స్థానికత, ఉపాధ్యాయుల బదిలీలు, ఆరోగ్య బీమా, పెండింగ్‌లో ఉన్న డీఏలు తదితర సమస్యల గురించి ముఖ్యమంత్రికి విన్నవించారు.
వీటన్నంటిపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. గత పదేళ్లుగా సమస్యలు చెప్పుకునే అవకాశం ఉద్యోగులకు రాలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగుల డీఏ, ఇతర అంశాలపై కేబినేట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగ సంఘాలకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం నియమించామని సీఎం వారికి తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యోగుల తరపున ప్రాతినిధ్యం ఉండాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఉద్యోగా సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే.. ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేశారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..



### కేసీఆర్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి

## మాయావతి గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త రాజకీయ పొత్తు ఖరారైంది. బీఆర్‌ఎస్‌పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అంగీకారం తెలిపారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీప్రస్తుతం ఏ కూటమిలోనూ లేనందున మాయావతి పొత్తుకు అంగీకరించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్ వెల్లడించారు. ఎంపీ ఎన్నికల్లో గులాబీ పార్టీతో కలిసి పోటీ చేస్తున్నట్లు, ఇరు పార్టీల పొత్తుపై త్వరలో కేసీఆర్‌తో తదుపరి చర్చలు ఉంటాయని ప్రవీణ్‌కుమార్‌తెలిపారు. ఈ క్రమంలో కేసీఆర్‌తో చర్చలకు ఎంపీ రాంజీ మాయావతి దూతగా వస్తారని ఆయన వెల్లడించారు. ఇటీవల ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని బీఎస్పీ అధినేత్రి మాయావతి చేసిన వ్యాఖ్యలతో సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే.

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌కి భారీ షాక్

### బీజేపీలో చేరిన మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ నుంచి ఇతర పార్టీలకు నేతల వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ పార్టీ మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు బీఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మహబూబాబాద్, ఆదిలాబాద్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గోడం నగేశ్, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో వీరు నలుగురు బీజేపీలో చేరారు. బీజేపీ కండువాలను కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ నాయకులు లక్ష్మణ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా, ఇప్పటికే పలువురు

మిగతా 2లో..




## రియల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### క్రెడాయ్ ప్రాపర్టీ షో ముగింపు కార్యక్రమంలో మంత్రులు భట్టి, ఉత్తమ్ భరోసా

**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం వారు హైటెక్స్‌లో క్రెడాయ్ పాపర్టీ షో ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ.. తెలంగాణలో రియల్ ఎస్టేట్, అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించాల్సిన అవసరం ఉన్నదన్నారు.
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన రోడ్లు, విద్యుత్తు, నీటి సరఫరా

మిగతా 2లో..

### కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు

## కొత్త కమిషనర్లు..!

### 15లోగా భర్తీ చేయనున్న సెలక్షన్ కమిటీ..!




**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీలను భర్తీ చేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం సీఈసీ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. ఇంతకు ముందు కమిషనర్లుగా కొనసాగిన అనూప్ చంద్రపాండే పదవీ విరమణ చేయగా.. అరుణ్ గోయల్ రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించే

మిగతా 2లో..

## ప్రతీ తండా, గ్రామానికి బీటీరోడ్లు

### ఎస్ఎల్‌బీసీ, డిండి పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**దేవరకొండ, మార్చి 10 (అక్షరం న్యూస్)**
దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతీ తండా, గ్రామానికి బీటీరో డ్డు వేయిస్తామని, శ్రీశైలం సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ మీనాక్షి సెంటర్‌లో రూ.14కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు ఆయన శంకుస్థాపనచేసి మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలం సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు నిధులు





• 2లో

### కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ది

## తప్పుడు నిర్ణయం

### టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం

### ఇందిరమ్మ ఇండ్ల పథకానికి

## నేడు శ్రీకారం

### భద్రాచలంలో ప్రారంభించనున్న సీఎం



**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సోమవారం ప్రారంభంకానున్నది. సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం వేదికగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం మణుగూరులో నిర్వహించనున్న

మిగతా 2లో..

# మాతృ భాష పరిరక్షణకు అందరం కృషి చేయాలి

**ఖమ్మం, మార్చి 10 (అక్షరం న్యూస్)**

మాతృ భాష పరిరక్షణకు అందరం కృషి చేయాలని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు ఖమ్మంలో ఎన్వీ రమణ అభిమానులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఎర్నేని రామారావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎన్వీ రమణ దంపతులను సన్మానించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్వీ రమణ మాట్లాడుతూ.. తనకు ఖమ్మంలో సన్మానం చేయడం సంతోషకరంగా ఉందని చెప్పారు. సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత సన్మానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. తాను సీజేఐగా ఉన్నపుడు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులుగా ఎంపికయ్యారని తెలిపారు. ఖమ్మం అంటే ఉద్యమాల ఖిల్లా.. పోరాటాల జిల్లా అని చెప్పారు. పుచ్చలపల్లి సుందరయ్య పుస్తకంలో సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో ఖమ్మం ప్రస్తావన చదివానని గుర్తుచేసుకున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, బొడేపూడి, నల్లమల్ల, చిర్రావూరి లాంటి నేతలున్న జిల్లా ఇదని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో తనకు ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌తో ఖమ్మం జిల్లా సస్య శ్యామలంగా మారిందని చెప్పారు. ఈ సందర్భంగా ఖలీల్ ఖిబ్రా రాసిన కవితకు దాశరథీ అనువాదాన్ని ఎన్వీ రమణ చదివారు. కిన్నెరసాని గూర్చి విశ్వనాథ సత్యనారాయణ చక్కగా రాశారని వివరించారు. భద్రాచలం రామాలయంతో ఈ జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందిందని చెప్పారు. సమాజంలో ధనికులు, పేదల మధ్య దూరం లేకుండా చేయాలని సూచించారు. పొరుగు వారి గూర్చి ఆలోచన చేయాలన్నారు. ఏ దేశంలో ఉన్నా తల్లిదండ్రులను, మన గ్రామాన్ని మరవవద్దని సూచించారు. ఎవరెస్ట్ శిఖరం ఎక్కినా మీ గ్రామాల్లోనే మొదట మెచ్చుకుంటారని ఎన్వీరమణ తెలిపారు.

# ప్రతీ తండా, గ్రామానికి బీటీరోడ్లు

కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ఎమ్మెల్యే కమ్యూనిస్టు పార్టీ నుంచి బీఆర్ఎసకు అమ్ముడుపోయి క్రషర్‌మిల్లు, ఆస్తులు సంపాదించుకున్నాడాని విమర్శించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు అదనంగా నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు రూ.20 కోట్లతో నిర్మిస్తున్న గోదాదేవిసమేత వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. గుట్టపైకి రహదారి, ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, రోడ్లుభవనాలశాఖ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ ఖాజన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, జాల నర్సింహారెడ్డి, పార్వతి, జూలూరి ధనలక్ష్మి, బాలనారాయణ, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, కొంద్ర శ్రీశైలంయాదవ్, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, పున్న వెంకటేష్, సిరాజ్‌ఖాన్, రుక్మారెడ్డి, ఎంపీపీ రేఖ, సతీషరెడ్డి, పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

చింతపల్లి: పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్–హైదరాబాద్ రాష్ట్ర రహదారిని రెండు కిలోమీటర్ల మేర రూ.4కోట్లతో నాలుగు లేన్లుగా మార్చే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే బాలునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవాని, పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఆర్ఎన్.ప్రసాద్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని షిర్డీసాయిబాబా ఆలయాన్ని మంత్రి దర్శించుకున్నారు.

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

కొండమల్లేపల్లి: మండల అభివృద్ధికి, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి వెంకట్‌రెడ్డిని ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి కోరారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనకు కొండమల్లేపల్లిలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండలం కేంద్రంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడి వద్ద మంత్రి బీపీ చెక్ చేయించుకొని గత ప్రభుత్వం ఆర్ఎంపీలను విస్మరించిందని, తమ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చి చేయూత అందించనున్నట్టు తెలిపారు.

## కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ది
# తప్పుడు నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్)**

కాళేశ్వరం పై బీఆర్ఎస్ అబద్దాలు చెబుతోందని, కాగ్ చెప్పిన వాస్తవాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం సవాల్ చేశారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిసి కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం కోదండరాం సోమాజిగూడ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితికి పని చేసిన హన్మంతరావు సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టవద్దన్నప్పటికి కేసీఆర్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదన్నారు. కాగ్ నివేదికలో ఉన్న అంశాలు మనమే స్వంతంగా రాసినట్టుందని.. ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఆర్థిక అంశాల గురించి అంచనా వేయకుండా నిర్మించారని ఆరోపించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను కొందరికి గుండు గుత్తగా కేటాయించారని కాగ్ వెల్లడించిందన్నారు.

కాళేశ్వరం ద్వారా రైతులకు సాగు నీరు అందించడం చాలా కష్టమని, ఒక ఎకరాకు నీరందించడానికి 46 వేల రూపాయలు ఖర్చు అవుతుందని కోదండరాం అన్నారు. రాష్ట్రంలో 60 శాతం విద్యుత్ కాళేశ్వరం నిర్వహణకు అవసరం ఉంటుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో మల్లన్న సాగర్ నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో భూకంపలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కేవలం కొండ పోచ్చమ్మ కాలువ నిర్మాణానికి రూ. 70 కోట్లు కేటాయించారని, గతంలో కడెం ప్రాజెక్ట్ మట్టి మాత్రమే కొట్టుకుపోయిందని.. తర్వాత జరిగిన నిర్మాణంలో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.

కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో పిల్లర్లు కుంగాయి.. ఇంటికి ఒక్క పిల్లర్ కుంగితే ఇల్లు నిలబడుతుందా..? అని కోదండరాం ప్రశ్నించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి 80 శాతం నీళ్లు అందించే బ్యారేజ్ అదే పగుళ్ళు చూపిందన్నారు. కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే కాదని.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు లక్షకు రూ. 87 వేలకోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా కుప్పకూల్చారని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇంజనిరింగ్ వ్యవస్థ నిర్వర్యం జరిగిందని.. దీనిపై సమగ్రంగా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గేందుకు రీషెడ్యూల్ చెయ్యాలని కోరుతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిస్థితి ఈ విధంగా మారడానికి కారణమైన బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కోట్ల రూపాయల దోపిడి జరిగిందని కోదండరాం తీవ్రస్థాయిలో విమర్శించారు.

# బ్రహ్మోత్సవ శోభ

**నేటి నుంచి లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు**

**నిత్య, మొక్కు కల్యాణాలు, హోమ పూజలు నిలివేత**



యాదగిరిగుట్ట: ఆర్తత్రాణపరాయణుడు.. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు.. కొండగుహలో స్వయంభువుగా పంచరూపాల్లో వెలసిన యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహుడి దివ్య సన్నిధి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమైంది. ఏటా ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వరకు 11 రోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందులో భాగంగా సోమవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

యాదగిరీశుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టాలైన స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం ఈ నెల 17న,బ్రహ్మోత్సవ తిరుకల్యాణోత్సవం 18న, దివ్యవిమాన రథోత్సవం 19న నిర్వహించనున్నారు. ప్రధానాలయ ఉద్ఘాట న అనంతరం స్వయంభువు సన్నిధిలో జరగనున్న రెండో వార్షిక బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే గాక దేశవిదేశాల నుంచి భక్తులతో పాటు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో రానున్నారు. అందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

నిత్య, మొక్కు కల్యాణాలు, సుదర్శన హోమ పూజలు నిలిపివేత

యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహుడి సన్నిధి లో ఈ నెల 11 నుంచి 21 వరకు కొనసాగనున్న వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11 రోజుల పాటు స్వామివారి నిత్య, మొక్కు కల్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేయనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ 11 రోజుల పాటు రాత్రి వేళ నిత్యార్చనల అనంతరం రాత్రి 8.15 నుంచి 9గంటల వరకు బలిహరణం, రాత్రి నివేదన నిర్వహిస్తారు. రాత్రి వేళ 8గంటలకు అలంకార తిరువీధి సేవలు, సర్వ దర్శనాలు ఆరంభించి 10గంటలకు శయనోత్సవ దర్శనం, ఆలయ ద్వారబంధనం చేస్తారు. ఈ నెల 17 నుంచి 19 వరకు నిత్యార్చనలు, భోగములు, 20, 21వ తేదీల్లో భక్తు లు నిర్వహించే అభిషేకం, నిత్యార్చనలు రద్దు చేసినట్టు అధికారులు ప్రకటించారు. కాగా, స్వామి సన్నిధిలో మొ క్కు సేవలు ఈ 11రోజుల పాటు సాయంత్రం 4నుంచి 5గంటల వరకు నిర్వహిస్తారు.

విష్ణుపుష్కరిణిలో చక్రతీర్థ స్నానాలు

యాదగిరీశుడి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో విశే ష ఘట్టం చక్రతీర్థ పుణ్యస్నానం భక్తులందరికీ కొండపైన విష్ణుపుష్కరిణిలోనే కల్పించనున్నారు. గతంలో ఆలయ ఉద్ఘాటనకు ముందు కొండపైన సహజ సిద్ధమైన స్వామివారి విష్ణుపుష్కరిణిలో అర్చకస్వాములు చక్రరాజం సుదర్శన చక్రానికి అవబృతస్నానం ఆచరించిన అనంత రం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేవారు.అయితే కొండకింద గండిచెరువు సమీపంలో భక్తుల పుణ్యస్నానాల కోసం లక్ష్మీపుష్కరిణి నిర్మించిన అధికారులు తొలిసారి బ్రహ్మోత్సవా ల్లో చక్రతీర్థస్నానాలు లక్ష్మీపుష్కరిణిలోనే కల్పించారు. కా గా, ఈ ఏడాది మాత్రం భక్తులందరికీ చక్రతీర్థ పుణ్యస్నానాలు కొండపైన విష్ణుపుష్కరిణిలో అనుమతించడం విశేషం.

తాత్కాలిక వేదికపై బ్రహ్మోత్సవ తిరుకల్యాణం

విశ్వవిఖ్యాత దివ్యక్షేత్రధామంగా, వేల కోట్ల రూపాయల తో తిరుమలతరహాలో పునర్నిర్మించిన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తాత్కాలిక వేదికపైనే బ్ర హ్మోత్సవ తిరుకల్యాణం నిర్వహించనున్నారు. ఆలయ పు నర్నిర్మాణంలో స్వామివారి నిత్యతిరుకల్యాణం, హోమ పూ జల నిర్వహణకు ప్రత్యేకంగా మండపాల నిర్మాణం లేకపోవడంతో అష్టభుజి ప్రాకార మండపంలోనే నిర్వహిస్తున్నా రు. శాశ్వత యాగశాల, కల్యాణమండపాల నిర్మాణం లేకపోవడంతో అష్టభుజి ప్రాకార ఉత్తర దిశలోని మండపం లో తాత్కాలిక యాగశాలలో హవన పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఉత్తర దిశలోని ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక ఏర్పాట్లతో స్వామివారి బ్రహ్మోత్సవ కల్యాణ వేదికను నిర్మించనున్నారు. ఈ కల్యాణ వేదికపైనే ఈ నెల 18న లక్ష్మీనృసింహుడి కల్యాణం నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

ఉదయం 10గంటలకు విశ్వక్సేనారాధన, స్వస్తివాచనం, రక్షాసూత్రధారణలతో తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలకు శ్రీకారం పలుకుతారు. సాయంత్రం 6.30 గంటలకు మృత్స్యంగ్రహణం, అంకురారోపణ

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి: ఈవో రామకృష్ణారావు

లక్ష్మీనరసింహస్వామి వార్షిక తిరుకల్యాణోత్సవ వైదిక పర్వాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావు తెలిపారు. ఆదివారం కొండపైన దేవస్థాన ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈఏడాది స్వామివారి బ్రహ్మోత్సవాలను రూ.1.60 కోట్ల బడ్జెట్‌తో నిర్వహించనున్నట్టు తెలిపారు. అందులో రూ.60లక్షలు విద్యుద్దీపాలంకరణలకు, మిగిలిన కోటి రూపాయలు పూజా కైంకర్యాలతో పాటు ఉత్సవాల నిర్వహణకు కేటాయించినట్టు చెప్పారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, ఎండవేడిమి నుంచి ఉపశమనం లభించేలా చలువపందిళ్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. భక్తుల రద్దీకి సరిపడా ప్ర సాదాలను సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే ప్రధానాలయంతో పాటు ఆలయ గోపురాలకు విద్యుద్దీపాలంకరణలు చేశామని, ప్రధాన రహదారులు, మెట్లమార్గం, ఆలయ ఘాట్‌రోడ్‌లో విద్యుద్దీపాలు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ నెల 17న స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం ప్రధానాలయ తూర్పు రాజగోపురం ఎదుట నిర్వహిస్తామన్నారు. తిరుకల్యాణానికి ప్రధానాలయ ఉత్తర దిశలోని తిరుమాఢవీధిలో కల్యాణవేదిక ఏర్పాటుచేసి నిర్వహిస్తామన్నారు. సుమారు 5 వేల మంది భక్తులు పట్టేలా మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ నెల 18న రాత్రి వేళ స్వామివారి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవ కల్యాణ టికెట్లను 600 మాత్రమే విక్రయిస్తామని, భక్తులు రూ. 3000 రుసుము చెల్లించి ఈ టికెట్లు పొందాలన్నారు. ఈ నెల 19న ఆలయ తిరువీధుల్లో నిర్వహించే దివ్యవిమాన రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు.

నేడు గుట్టకు సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం హోదాలో తొలిసారిగాయాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం దర్శించుకోనున్నారు. ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా ఆయన ఇక్కడికి రానున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం సీఎం పర్యటన ఏర్పాట్లను పూర్తిచేసింది. ఇప్పటికే కొండకింద పాత గోశాల ప్రాంతంలో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు పూర్తిచేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు కొం డపైకి భక్తుల వాహనాలు, స్వయంభువుల దర్శనాలకు భక్తులను అనుమతించడం లేదని దేవస్థాన అధికారులు తెలిపారు. సీఎం ఉదయం 8.45గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఉదయం 9గంటల కు కొండకింద పాతగోశాల సమీపంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు.అక్కడినుంచి రోడ్డు మార్గంలో మూడో ఘాట్‌రోడ్ మీదుగా కొండపైకి చేరుకుంటారు. కొండపైన వీఐపీ అతిథి గృహం లో కాసేపు విశ్రాంతి తీసుకుని పడమటి దిశలోని లిఫ్టు నుంచి ఉత్తర తిరుమాఢవీధిలోనికి చేరుకుంటారు. ఉత్తర పంచతల రాజగోపురం నుంచి ప్రధానాలయంలోనికి ప్రవేశిస్తారు. ప్రధానాలయ ముఖమండపంలోని ధ్వజస్తంభానికి మొక్కి గర్భాలయంలోని స్వయంభువుల ను దర్శించుకుని మొక్కు చెల్లిస్తారు. అనంతరం ప్రధానాలయ ముఖమండపంలో బ్రహ్మోత్సవ తిరుకల్యాణం లో తొలి రోజు స్వస్తిపుణ్యాహావాచన పూజల్లో పాల్గొంటారు. సుమారు గంట పాటు పాల్గొని తిరుకల్యాణోత్సవానికి స్వామి, అమ్మవార్లకు అలంకరించే పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తారు. పూజల అనంతరం అతిథి గృహానికి చేరుకుని అక్కడినుంచి తిరిగి కాన్వాయ్‌లో కొండకింద పాతగోశాల హెలీప్యాడ్ వద్దకు వెళ్తారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు రానున్నారు. కాగా, యాదగిరీశుడి బ్రహ్మోత్సవాల్లో ఇప్పటి వరకు నలుగురు సీఎంలు స్వామి, అమ్మవార్లకు కల్యాణ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. టి.అంజయ్య, మర్రి జనార్ధన్‌రెడ్డి, నందమూరి తారకరామారావు, కేసీఆర్ తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు పోచంపల్లి ఇక్కత్ పట్టుచీరలు

నేడు సమర్పించనున్న చేనేత సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి: యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు పోచంపల్లి ఇక్కత్ పట్టుచీరలు సిద్ధమయ్యాయి. అమ్మవారు లక్ష్మీదేవిని పద్మశాలీలు ఆడపడుచుగా భావిస్తారు. దీంతో పద్మశాలీ కుటుంబా లు అత్యధికంగా ఉన్న భూదాన్‌పోచంపల్లిలో పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా స్వామివారి బ్రహ్మోత్సవాలకు లక్ష్మీదేవి అమ్మవారికి పట్టుచీరలు, స్వామివారికి పట్టు పంచె, శాలువాలు సమర్పించే ఆనవాయితీ కొనసాగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జీవో కూడా జారీ చేసింది. భూదాన్‌పోచంపల్లి పట్టుచీరలు, వస్త్రాలు సమర్పించేందుకు ఈవో అనుమతినిచ్చారు. ఈ నేపథ్యంలో 15 రోజులుగా పద్మశాలి మహాజన సంఘం భవనంలో మగ్గం ఏర్పాటు చేసి నియమ నిష్టతో చేనేత కళాకారుడు మేకల రామకృష్ణ ఈ వస్త్రాల తయారీ లో నిమగ్నమయ్యారు. వీటి కి సోమవారం ఉదయం స్థానిక మార్కండేశ్వరస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు శ్రేష్ఠి ఆధ్వర్యంలో చేనేత సంఘం నాయకులు, మార్కండేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ బడుగు చండికేశ్వర్‌తో కలిసి యాదగిరిగుట్టలో సమర్పించనున్నారు.

# గతంలోలా కాదు

అన్ని సంఘాల అభిప్రాయాలతోనే
తమ నిర్ణయాలుంటాయన్నారు సీఎం రేవంత్.

1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. కోదండరాం ఎమ్మెల్సీగా ఉంటే శాసనమండలికి గౌరవం ఉండేదన్నారు సీఎం రేవంత్. గవర్నర్‌తో చర్చించి కోదండరాంను మండలికి పంపుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణను తామే సాధించామని ఏ ఒక్కరు చెప్పుకున్నా అది అసంబద్ధమని బీఆర్ఎస్ నేతలకు చురకలంటించారు. విద్యార్థి, ఉద్యోగ, కార్మికుల పోరాటంతో తెలంగాణ సిద్ధించిందని చెప్పారు. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించానని కేసీఆర్ అంటారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి రక్తం చిందలేదేమో.. కానీ, రాష్ట్రం కోసం చాలా మంది ప్రాణాలు, రక్తం ధారపోశారని సీఎం రేవంత్ చెప్పారు.

## కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు
# కొత్త కమిషనర్లు..!

తరుణంలోనే ఆయన అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ఆమోదం తెలిపారు. ఈ ఖాళీలను మార్చి 13లోగా భర్తీ చేసేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తున్నది.

హోం సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్

సెక్రటరీతో కూడిన న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ మొదట రెండు పోస్టులకు ఐదుగురి పేర్లతో రెండు వేర్వేరు పేర్లను షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఆ తర్వాత ప్రధాని మంత్రి నేతృత్వంలోని కమిటీ ఇద్దరు కమిషనర్లను ఖరారు చేసింది. ఈ కమిటీలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ ర ఉంటారు. అయితే, కమిటీలో సభ్యుల సౌకర్యాన్ని బట్టి ఈ నెల 13, 14 తేదీల్లో సెలక్షన్ కమిటీ సమావేశం అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నెల 15లోగా నియామకాలను పూర్తి చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## కేసీఆర్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి
# మాయావతి గ్రీన్ సిగ్నల్

కాగా, ఇప్పటికే తెలంగాణ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఇటీవల కలిసిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలోనే పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై చర్చించారు. అప్పుడే పొత్తు ఉంటుందని ప్రకటించారు. ఈ క్రమంలోనే బీఎస్పీ అధినేత్రి మాయామవతి కూడా బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. దీంతో త్వరలోనే సీట్ల పంపకాలపై చర్చించి, నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి
# నేడు శ్రీకారం

బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందజేస్తుంది. సొంత జాగ లేనివారికి ఇంటిస్థలంతోపాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేస్తారు.ఏటా 4.50 లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటికే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున 4,16,500 ఇండ్లు మంజూరు చేసింది. మిగతా 33,500 ఇండ్లను రాష్ట్ర రిజర్వు కోటా కింద ఉంచింది. ఈ పథకం అమలుకు హడ్కో నుంచి రూ.3 వేల కోట్ల నిధులను సమీకరించింది. వీటి ద్వారా 95 వేల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో గ్రామాల్లో 57 వేల ఇండ్లు, పట్టణ ప్రాంతాల్లో 38 వేల ను నిర్మించనున్నది. వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను ప్రభుత్వం రూపొందించింది.

# బీఆర్ఎస్‌కి భారీ షాక్

తెలంగాణలో బీజేపీకి 12 సీట్లు ఖాయం: డీకే అరుణ

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 12 ఎంపీ సీట్లు గెలవబోతున్నామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్ లో 33 శాతం రిజర్వేషన్‌తో మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం రాబోతుందన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా మోర్చా కార్యవర్గ సమావేశానికి డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాలే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రామరాజ్య స్థాపనలో ముందడుగు వేసిన ప్రధాని మోదీకి మహిళలంతా అండగా నిలవాలని డీకే అరుణ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిన విషయంతెలిసిందే. దీంతో లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## రియల్ అభివృద్ధికి
# సంపూర్ణ సహకారం

తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఆమోదించిన ప్రాజెక్టులను మాత్రమే ఈ ప్రాపర్టీ షోలో ప్రదర్శనకు ఉంచినట్టు క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వీ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రియల్ రంగంలో చెన్నై, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ నగరాల కంటే హైదరాబాద్ ముందువరుసలో ఉన్నదని క్రెడాయ్ ప్రధాన కార్యదర్శి బీ జగన్నాథరావు అన్నారు. కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్ జైదీప్‌రెడ్డితోపాటు పలువురు డెవలపర్లు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో నకిలీ నోట్ల కలకలం..

ఖమ్మం: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారంలో నకిలీ నోట్లు కలకలం రేపుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో కిష్టారం పెట్రోల్ బంక్ లో 5 వేల రూపాయల డీజిల్ కొట్టించుకొని గుర్తు తెలియని వ్యక్తులు పది రూ.500 నకిలీ నోట్లు ఇచ్చారు. వాటిని సిబ్బంది గుర్తించి వెంటనే కారును పట్టుకునేందుకు ప్రయత్నించడంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి కారుతో పరారయ్యారు. ఆ కారు ఖమ్మం వైపు నుంచి వచ్చిందని సిబ్బంది చెబతున్నారు. బంకు సిబ్బంది ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో సమర్ధవంతంగా రాణించాలి

**మహిళలు చట్టాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి మహిళా ఎస్. ఐ గంజి సప్న**

**మహిళా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వీశంశెట్టి పద్మజ ఎన్ఎఫ్ఐడబ్ల్యు**

**మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి, మహిళా దినోత్సవ వేడుకలు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.10/ అక్షరం న్యూస్:**

మహిళలందరూ పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణించాలని పట్టణ మహిళా ఎస్.ఐ గంజి సప్న పిలుపునిచ్చారు. సిపిఐ అనుబంధం మహిళ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత సమాఖ్య సీనియర్ నాయకురాలు సత్యవతి అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మహిళా ఎస్.ఐ గంజి సప్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేటి సమాజంలో వివాహ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని, యుక్త వయసులో ఆకర్షణలకు గురి కాకుండా సరైన జీవన మార్గాన్ని అనుసరించడం ఎంతో అవసరమని అన్నారు. తల్లితండ్రులు తమ కూతుర్లను చదువు వైపు అడుగులు ముందుకు సాగేలాగా చొరవ చూపాలని, ప్రతి మహిళ ఆర్థిక స్వాలంభన దశగా అడుగులు వేయాలని కోరారు. ఉపాధ్యాయురాలు బిక్కుమల్లు కవిత, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీశంశెట్టి పద్మజ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై, ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల కోసం ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 అని, ఈ మార్చి 8 మహిళా హక్కుల సాధన దినోత్సవంగా ప్రపంచ దేశాల్లోని మహిళలు జరుపుకుంటున్నారు. ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉన్నారని, మహిళా సాధికారత అని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతు%శీ%దని విమర్శించారు. 33శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దాన్ని 2026 అమలు చేస్తానని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మణిపూర్ లాంటి ఘటనలు మహిళలపైన హింస, అత్యాచారాలు, హత్యలు నేపథ్యంగా పరిపాలన కొనసాగుతా ఉందని , మనుధర్మ భావజాలాన్ని ప్రచారం చేస్తున్నటువంటి ప్రభుత్వాల నీడలో మహిళలకు రక్షణ లేదని సోషలిజం సాధించినప్పుడే నిజమైన మహిళా విముక్తి కలుగుతుందని అన్నారు. శ్రామిక మహిళలుకి చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నారని, శ్రామిక మహిళలకి కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు 100 రూపాయలు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం, సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళలు, పేద, మధ్యతరగతి మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కేకే కట్ చేసి, పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకులు గాలి పద్మ, లక్ష్మి, మేరమ్మ, హైమా, సింధు, లక్ష్మి, పి పద్మ, రమ, నాగమణి, ఈశ్వరమ్మ, సంఘమిత్ర, బాదమ్మ, అమ్మి, భాను, ఊక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యెర్రా కామేష్

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యెర్రా కామేష్ పేరును ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చ్.10/ అక్షరం న్యూస్:**



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్ ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిదంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ టిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కామేష్ ను జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, నాగుల రవికుమార్, యర్రంశెట్టి రాజేశ్వరి, కేతిని కుమారి తదితరులు అభినందించారు.

# మెగా జాబ్ వేళలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -10 అక్షరం న్యూస్**

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అందజేశారు.ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సందర్శించారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో గల ఉన్న ఉపాధి అవకాశాలు తెలియజేస్తూ అర్హులైన వారికి వెంటనే ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళాను జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి,జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.ఐటి, ఫార్మా, నిర్మాణరంగం, మార్కెటింగ్ మొదలగు వివిధ రంగాలకు చెందిన 65 కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయని, కంపెనీలలో గల ఉద్యోగ అవకాశాల ప్రకారం 7వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. మెగా జాబ్ మేళా వినియోగించుకుంటూ యువత ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సాధించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ మెగా జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన కంపెనీల స్టాళ్లను పరిశీలించి ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు మంథనిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువత తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించాలని, ప్రైవేట్ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాలని సీపి అన్నారు.మనం ముందుగా ఇతరులతో కమ్యూనికేట్ చేసేందుకు వీలుగా ఆంగ్ల భాష నేర్చుకోవాలని, దాని తర్వాత నిరంతరం మాట్లాడితే మన కమ్యూనికేషన్ స్కిల్స్ సైతం పెరుగుతాయని, జీవితంలో ముందుగా ఒక ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని,



సమాజంలో మనకు తెలిసిన అనేకమంది గొప్పవారు చిన్న చిన్న ఉద్యోగాలతోనే తమ కెరీర్ ప్రారంభించారని పోలీస్ కమీషనర్ అన్నారు.

మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1377 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 330 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు,629 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ- ఎ.సురేష్ ,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, మంథని ఎంపీపీ కొండ శంకర్, రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ మన్మోహన్,సిబ్బంది, సంబంధిత అధికారులు,నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వేలాదిమంది నిరూపేదలకు గూడు కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదే

-భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారానే నిరుపేదలకు న్యాయం

-12వ తేదీన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను అందజేయనున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

-పేదల ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.10/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో గతంలో ప్రకటించిన 807 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల వద్ద కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు చేతుల మీదుగా 12 వ తారీకు మంగళవారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ఇంటి స్థలం లేని అర్హులుగా ఎంపికైన 807 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాన్ని అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాత కొత్తగూడెంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో వేలాది మంది నిరుపేదలకు గూడు కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీ దేనని , నియోజకవర్గంలో అనేక కాలనీలు నిర్మించి 20వేల కుటుంబాలకు గూడు నిలబెట్టిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. పోరాటాల ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు .వేలాదిమంది గూడు లేని నిరుపేదలను సమీకరించి ప్రభుత్వాలపై పోరాటాలు చేయటం ద్వారానే పేదోడి ఇంటికల నిజమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల పంపిణీలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పేదలకు ఇళ్ల స్థలాలు అందజేసేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారని అన్నారు .పాత కొత్తగూడెంలో పేదలకు అందించిన ఈ ఇళ్ల స్థలాల్లో ప్రజలకు మౌలిక వసతులైన మంచినీళ్లు ,విద్యుత్తు, రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మాణానికి నిధులు కేటాయించి, ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కునంనేని కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమ్మలయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, 11 వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలార్ ప్రసాద్, సురేష్ ,శాఖ కార్యదర్శులు సూరి మెను జనార్ధన్, ఎస్కే జలీల్, మట్టపర్తి రమేష్, కోన హరి, నాగరాజు చందర్ తోగరు న రేందర్ ,భానోత్ శ్రీను, కుట్టి భాగ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ఇంటిని మాకు ఇప్పించాలి



**పెద్దపల్లి టౌన్ మార్చి 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణం శివాలయం పక్కన జలిల్ కు చెందిన ఇల్లును కొనుగోలు చేశామని తాము కొనుగోలు చేసిన ఇంటిని మాకు ఇప్పించాలని చందపల్లికి చెందిన బట్టు కమల అధికారులను వేడుకున్నారు. 2016 లోనే ఇంటిని కొనుగోలు చేసి భర్త బట్టు మల్లయ్య పేరున రిజిస్ట్రేషన్ చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో వివరించారు బట్టు మల్లయ్య భార్య కమల పేరున గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించాడని పేర్కొన్నారు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మొటేషన్ కోసం మున్సిపల్ అధికారికి ఇచ్చినా కాలయాపన చేసినట్లు వాపోయారు మున్సిపల్ ప్రజా ప్రతినిధి భర్త మాట్లాడుతానని చెప్పి ఇంతవరకు కూడా న్యాయం చేయలేదని అన్నారు మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజా ప్రతినిధి భర్త మేము కొనుగోలు చేసిన ఇంటిని తిరిగి అమ్మిన వ్యక్తిపై అక్రమంగా మొటేషన్ చేయించాడని ఆరోపించారు స్థానిక ప్రజాప్రతినిధి భర్త బెదిరింపులకు పాల్పడుతున్నాడని విలపించారు నా భర్త పొలం వద్దకు వెళ్లి వస్తుండగా జరిగిన ఆక్సిడెంట్ పై అనుమానాలు ఉన్నాయని అధికారులు స్పందించి విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలని కోరారు సమావేశంలో కుటుంబ సభ్యులు చందు అంజి ఎలువాక శ్రీనివాస్ పాల్గొన్నారు

# ‘నీట్’ దరఖాస్తుకు గడువు పొడిగింపు

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.10/ అక్షరం న్యూస్ బీఎంబీబీఎస్, డెంటల్, ఆయూష్, బివిఎస్సి మరియు ఏహెచ్ వంటి కోర్సులో ప్రవేశాలకు గాను జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ -2024 కు ధరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీని ఈ నెల 16 రాత్రి 10.50 గంటల వరకు పొడిగించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి



**పెద్దపల్లి టౌన్ మార్చి 10 అక్షరం న్యూస్**

సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అంబేద్కర్ కూడలిలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కడారి సునీల్ అరికిళ్ల రామలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు హాజరై మాట్లాడుతూ 1857 సంవత్సరం పూణేలో భారతదేశంలో దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా అందరూ చదువుకోవాలని విజ్ఞానవంతులు కావాలని అన్నారు విద్య మనిషి ఎదుగుదలకు ముఖ్య భూమిక పోషిస్తుందని అటువంటి విద్య సంపన్నుళ్ళకే కాకుండా అట్టడుగు బడుగు బలహీన దళిత అణగారిన వారికి విద్య ఎంతో అవసరమని మొట్టమొదటిసారిగా పంతులమ్మగా సావిత్రిబాయి పూలే విద్యను పేదవారికి ప్రసాదించిందని అన్నారు ఆ విద్య నేడు కలెక్టర్లు ఐఏఎస్ ఐపీఎస్ వివిధ వర్గాల హోదాలలో ఉంటున్నటువంటి ముఖ్యమైన అధికారాలు సావిత్రిబాయి పూలే పెట్టిన బిక్షం అని అన్నారు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ప్రతి గ్రామంలో నిరక్షత లేకుండా అక్షర ఉజ్వల రాత్రి బడి మళ్లీ కొనసాగించడానికి ప్రతి పౌరుడు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు అప్పుడే సావిత్రిబాయి పూలేకు నిజమైన నివాళులు అర్పించినట్టు అవుతుందని అన్నారు ఈకార్యక్రమంలో గొటే రాజయ్య గొట్టే లింగయ్య నెరిమెట్ల రామస్వామి నర్సింగ్ పెరికరాయమల్లు నూర్జిబి సునీత తిరుమల్ సిరిసిల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 10 (అక్షరం న్యూస్):**

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళులర్పించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని, మహిళలు విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి పూణేలో మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటుచేసి విద్యను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి,అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎర్ర, అప్పని బిక్షపతి, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 10(అక్షరం న్యూస్):**

పేదలకు అండగా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే సుస్థిర రాజ్యాంగాన్ని మన అంబేద్కర్ దేశానికి అందించారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అందే గణేష్, ఉపాధ్యక్షులు లింగాల సంపత్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, జేరిపోతుల ఐలయ్య, మాడుగుల సంపత్ కుమార్, తాడూరి చిరంజీవి , అందే రమేష్, గిన్నారపు సంపత్, అందే దయాకర్, అందే నరేష్, గిన్నారపు పోచయ్య, శంకర్, రవీందర్, సాయి, దేవేందర్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమికి 400 సీట్లు

## బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమాం



భువనగిరి టౌన్, మార్చి 10: పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బీజే పీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమికి 400 సీట్లు వస్తాయని బీజేపీ జాతీ య కార్యదర్శి సత్యకుమార్ అన్నారు. ఆదివారం భువనగిరిలో జరిగిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ విజయాన్ని అడ్డుకునేందుకు ఇండియా కూటమి చేస్తున్న ప్రయత్నాలన్నీ వృథా అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనను దేశం మరోమారు కోరుకుంటున్నదని, మోదీ నాయకత్వాన్ని అడ్డుకునే శక్తి ఎవ్వరికీ లేదన్నారు. రాష్ట్రంలో గతం కంటే మెరుగైన సీట్లు సాధిస్తామన్నారు. ఆ విజయోత్సవంలో భువనగిరి నియోజకవర్గాన్ని కూడా నిలిపే బాధ్యత కార్యకర్తలదన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు తదితర సంచలన నిర్ణయాలతో పాటు మోదీ పాలనతో బీజేపీ గెలుపు ఖాయమైందన్నారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడు తూ, దేశాన్ని అగ్ర రాజ్యంగా తీర్చేందుకు పదేళ్లుగా శ్రమిస్తున్న ప్రధాని మోదీకి అండగా నిలిచే సమయం భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఆసన్నమైందన్నారు. మూడోసారి ప్రధాని మోదీయేనని ఈ పాటికే స్పష్టమైన నేపథ్యంలో భువనగిరి బీజేపీ ఎంపీని గెలిపించి మోదీకి కా నుకగా ఇవ్వాలని కోరారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస ప్రభాకర్, గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడుతుందని, ఇప్ప టి నుంచే కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని, ఇంటింటా ప్రచా రం ప్రారంభించాలని సూచించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం భాస్కర్, యన్నం శివకుమార్, ఊట్కూరి భాస్కర్‌గౌడ్, మునిసిపల్ వైస్‌చైర్మన్ మాయ దశరథ, పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి, పి.పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులు కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: హమాలీ కార్మికుల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని బీజేపీ జాతీయ కా ర్యదర్శి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం గుట్టలో హమాలీ కార్మికుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుట్టలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి చాయ్ పే చర్చ కార్యక్రమంలో పా ల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు పడాల శ్రీనివాస్, కర్రె ప్రవీణ్, గుంటిపల్లి సత్యనారాయణ, రచ్చ శ్రీనివాస్, చిరిగె శ్రీనివాస్, అశోక్, అచ్చయ్య, శ్యామ్‌సుందర్, ప్రభాకర్, కర్రె శ్యామ్, పాల్గొన్నారు.

# మేళ్లచెర్వులో ఘనంగా రథోత్సవం

## కొనసాగిన ఎద్దుల పందేలు, మహిళా కబడ్డీ పోటీలు

మేళ్లచెర్వు, మార్చి 10: మండల కేంద్రంలోని ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శం భులింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు మూడో రోజు ఆదివారం కూడా కొనసాగా యి. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన లు కొనసాగాయి. ఆనవాయితీ ప్రకారం పూలతో అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల శివనామస్మరణ నడుమ ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమాల్లో ఎంపీపీ కొట్టె పద్మ, సదేశ్వరావు, జడ్పీటీసీ పద్మ, తహసీల్దార్ జ్యోతి, చైర్మన్ శంభిరెడ్డి, ఈవో కొండారెడ్డి, ఎస్ఐ పరమేష్, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, రాధాకృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు పండ్ల విభాగంలో పల్నాడు గిత్తల హవా

స్వయంభు శంభులింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థా యి ఎద్దుల పందేలు ఆదివారం రసవత్తంగా కొనసాగాయి. నాలుగు పండ్ల విభాగంలో 13జతలు పాల్గొనగా పల్నాడు జిల్లా మేడికొండూరు మండలం, పాలడుగు శాఖమూరి విజయపవన్ గిత్తలు 4570.7 అడుగులు లాగీ మొదటి బహుమతిగా గెలుచుకున్నాయి. రెండో బహుమతిని పల్నాడు జిల్లా పెద్దకాకాని తోట శ్రీనివాసరావుకు చెందిన గిత్తలు 4184.6 అడుగుల దూరం లాగి రూ.50వేలు గెలుచుకున్నాయి. ఆదివారం రాత్రి ఆరు పండ్ల విభాగ పోటీలు కొనసాగాయి.

హోరాహోరీగా మహిళా కబడ్డీ పోటీలు



జాతర సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు ఆ దివారం హోరాహోరీగా కొనసాగాయి. పోటీల్లో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, హైదరాబాద్,కృష్ణా, విజయనగరం, కరీంనగర్, వైజాగ్ నుండి మొత్తం 16 జట్లు వచ్చాయి.ఆదివా రం లీగ్‌మ్యాచ్‌లు కొనసాగాయి.

పిల్లలమర్రిలో ర?థోత్సవం

సూర్యాపేటరూరల్: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా పిల్లలమర్రి శివాలయాల్లో ఆదివారం తెల్లవారు జామున రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాదేవ నా మేశ్వరాలయం నుంచి ఎర్రకేశరాలయం వరకు గ్రామ వీధు ల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నెల్లు ఆగాల్సిందే!

### త్వరలో ఎలివేటెడ్ కారిడార్ పనులు
### రక్షణశాఖ భూసేకరణకు మరింత సమయం
### ప్యారడైజ్ - శామీర్‌పేట వరకు ఆరు లేన్లు
### 11.12 కిలోమీటర్లు ఎలివేటెడ్‌లో నిర్మాణం
### మొత్తం 18.1కి.మీ మార్గానికి రూ.2,232 కోట్లు

హైదరాబాద్: హైదరాబాద్ - కరీంనగర్ రాజీవ్ రాహదారిలో వాహనదారులకు గుదిబండగా మారిన ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభానికి మరో ఆరు నెలల సమయం పట్టనుంది. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట వరకు ఆరులైన్ల కారిడార్ నిర్మాణాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టనుంది. ఈ ప్రాజెక్టును మొత్తం రూ.2,232 కోట్లతో చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనపరమైన అనుమతులిచ్చింది. దీంతో త్వరలోనే హెచ్ఎండీఏ అధికారులు టెండర్ ప్రక్రియను సైతం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం అవసరమైన భూమి 197.20 ఎకరాలు కాగా, అందులో రక్షణ శాఖ భూమి 113.48 ఎకరాలను సేకరించాల్సి ఉంది. రక్షణ శాఖకు భూమికి సరిసమాన విలువైన భూమి ఇవ్వడమా.? లేకుంటే పరిహారం చెల్లించడమా? చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూములను మరో 83.72 ఎకరాలను సేకరించాలి. ఇప్పటికే కేంద్రం ఆ భూములిచ్చేందుకు ముందుకు రాగా స్థానిక అధికారులు భూసేకరణ జరిపి వేగవంతంగా అప్పగించడానికి ఓ ఐఏఎస్ అధికారి బాధ్యత తీసుకుంటే సుమారు ఆరు నెలలలో ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో టెండర్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

ప్రాజెక్టు స్వరూపం ఇదీ

ప్యారడైజ్ జంక్షన్ నుంచి వెస్ట్ మారేడ్‌పల్లి, కారా?నా, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, హకీంపేట్, తూంకుంట, శామీర్‌పేటలోని ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఆరు లైన్లతో మొత్తం 18.1 కిలోమీటర్ల మేర ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఇందులో 11.12 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్‌లో నిర్మాణం చేయనున్నారు. అండర్‌గ్రౌండ్ టన్నెల్ కూడా 300మీటర్ల మేర నిర్మించనున్నారు. 11.12 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌లో నిర్మాణం జరగనుంది. దీనికి సంబంధించి 287 పిల్లర్లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టును తర్వితగతిన పూర్తి చేయడానికి హెచ్ఎండీఏ అధికారులు ప్రీకాస్ట్ పద్ధతిలోనే కారిడార్ నిర్మాణం చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.1.430 కోట్ల వరకు ఉండగా, ఇక భూసేకరణ, కంటోన్మెంట్‌కు క్యాష్ డిపాజిట్, పది శాతం యూటిలిటీ చార్జీలు, జీఎస్టీ, ఇతరతర పన్నులు రూ.802 కోట్ల వరకు వ్యయం ఉండనున్నట్లు తెలిసింది. ఈ ప్రాజెక్టుతో రాజీవ్ రహదారి మార్గంలో సికింద్రాబాద్‌తో పాటు కరీంనగర్ వైపు ట్రాఫిక్ కష్టాలుండవు. కరీంనగర్ వైపు మెరుగైన ప్రయాణ సదుపాయం కలుగనుంది. ఇంధనం ఆదాతో వాహనదారులపై భారం తగ్గనుంది. నగరం నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ఆర్ వరకు చేరుకునే అవకాశం ఉంటుంది.



# పదేండ్లు పాలించిండ్రు

## యూనివర్సిటీ కాంపౌండ్ కూడా నిర్మించలే - మంత్రి పొంగులేటి





రాష్ట్రాన్ని పదేండ్లు పాలిటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కాకతీయ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ కూడా నిర్మించలేకపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దుయ్యాబట్టారు. ఆదివారం ఆయన హన్మకొండలో పర్యటించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యా, వైద్యరంగానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత వర్సిటీలో అడుగుపెట్టిన మంత్రులం తామే అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మార్చి 11వ తేదీ సోమవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభం కాబోతోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 75రోజుల్లోనే 31వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. టీఎస్‌పీఎస్సీని పునరుద్ధరించి ఉద్యోగ నోటీఫికేషన్లు ఇస్తున్నామని చెప్పారు.

# కొమురవెల్లికి పోటెత్తిన భక్తులు

కొమరవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని పెద్దపట్నం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వరుసగా మూడురోజులు సెలవు దినాలు రావడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. దీంతో ఆలయ ప్రాంగణం మల్లన్న నామస్మరణతో మారుమోగుతుంది.స్వామివారికి అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు. పట్నాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు. మహామండపంలో స్వామివారికి కల్యాణం నిర్వహించి ఓడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి శ్రీఘ్ర దర్శనానికి 2 గంటలు, ధర్మ దర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించారు ఆలయ అధికారులు.

# ఎన్నికల వేళ.. డీప్ ఫేక్ ఆందోళనలు.. అరికట్టలేమా?



ఢిల్లీ: డీప్ ఫేక్ టెక్నాలజీతో ఎదురయ్యే పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది 50కి పైగా దేశాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఫేక్ వీడియోలు సృష్టించే అవకాశమూ లేకపోలేదు. ఆ మధ్య హీరోయిన్ రష్మికా మందన్న డీప్ ఫేక్ బారిన పడింది. ఆ తరువాత పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికలు జరగబోతుండగా.. బిలయన్ల మంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డీప్ ఫేక్ టెక్నాలజీతో వీడియోలు, వాయిస్ రికార్డులు, ముఖాలను మార్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. రాజకీయ నాయకులు ఇచ్చే ప్రసంగాలను వారిని కించపరిచే విధంగా మార్చే ప్రమాదమూ ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలు ఈ విషయంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచిస్తున్నారు.

డీప్ ఫేక్‌తో తప్పుడు సమాచారం సృష్టించడం, ప్రజల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉంది. 2017 చివరిలో ఆన్‌లైన్‌లో 7,900 వీడియోలతో డీప్‌ఫేక్ కంటెంట్ విస్తరణ పెరిగింది. 2019 ప్రారంభంలో, ఈ సంఖ్య దాదాపు రెండింతలు పెరిగి 14,678కి చేరుకుంది. 2024నాటికి టెక్నాలజీ మరింతగా పెరిగిపోయింది.

ఇటీవల అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, ప్రస్తుత అధ్యక్షుడు జో బిడెన్‌ల డీప్‌ఫేక్ వీడియోలు అధ్యక్ష ఎన్నికల సమయంలో యూఎస్ పౌరులను గందరగోళపరిచాయి. రష్యాపై పోరాటంలో సైనికులు లొంగిపోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ కోరుతున్నట్లు చూపించే డీప్‌ఫేక్ వీడియో సోషల్ మీడియాలో ఒకటి వైరల్ అయింది. ఇది ఉక్రెయిన్ సైన్యంలో భయాందోళనలు, గందరగోళాన్ని సృష్టించింది.భారత ప్రభుత్వం వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు పలు ఆదేశాలు జారీ చేసింది. రూపొందించిన డీప్‌ఫేక్ కంటెంట్ విస్తరణను నియంత్రించాలని కోరింది. అయితే డీప్‌ఫేక్ దాడులకు వ్యతిరేకంగా సంస్థలు తమను తాము రక్షించుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# అన్ని గ్యారెంటీలు అమలు చేస్తాం

## - ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్

బిజినేపల్లి, మార్చి 10 : అన్ని గ్యారెంటీలు అమలు చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవ ర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్య మని ధీమా వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెం వెంకన్న స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడా రు. ప్రజల పక్షాన గొంతెత్తి పోరాటం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం కట్టబెట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమ లు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తు న్నామన్నారు. అలాగే సోమవారం మరో రెండు గ్యారెంటీలను సీఎం అమలు ప్రకటన చేయ బోతున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెం టు స్థానం పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొ ల్లాపూర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, అలం పూర్ నియోజక వర్గాల్లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, జడ్పీ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల్లోని నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసేం దుకు ఉత్సాహంగా ఎదురు చూ స్తున్నారని సం తోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎంపీ సీటుకు దరఖాస్తు చేసుకున్న 26 మంది లో ఎవ్వరికి టికెట్ ఇచ్చిన వారి గెలుపు కోసం చి త్తశుద్ధి పనిచేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థిగా ఎవ్వరికి అవకాశం వచ్చినా కార్యకర్తలు, నాయకులు కలి సికట్టుగా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, మిద్దె మల్లేష్, వెంకటస్వామి, రామకృష్ణ, రాము, మిద్దె శ్రీశైలం, భగవంత్ గౌడ్, వాల్యానాయ క్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.



## యాదాద్రిని చూసి భద్రాద్రిని అభివృద్ధి చెయ్యాలి : సీఎం కి రమేష్ గౌడ్ వినతి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 10 /అక్షరం న్యూస్ : యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని భద్రాచలం వస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి ని సైతం యాదాద్రి లా అభివృద్ధి చెయ్యాలని బి ఆర్ ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ కోరారు . భద్రాద్రి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం టెండర్ ప్రక్రియ చేపట్టిన కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరారు ముంపు నుంచి భద్రాద్రి ని కాపాడాలని భద్రాచలం నుండి విడిపోయిన ముంపు మండలాలను తిరిగి తెలంగాణ లో కలపాలని లేని పక్షంలో ఐదు గ్రామ పంచాయతీ ల నైనా కలపాలని , భద్రాచలం పట్టణం లో కూరగాయల మార్కెట్ నుండి ఐ టి డి ఏ వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని రేపు భద్రాచలం వస్తున్న సీ ఎం గారిని కోరారు

## అర్హులైన పేదలకు ఇంటి స్థలం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని .. ఎమ్మెల్యే తెల్లం కి వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకుల పేదలకు కుల మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలని మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్) జిల్లా అధ్యక్షురాలు మేకల లత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అనంతరం మహాజన మహిళా సమైక్య (ఎంఎంఎస్) జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ...... భద్రాచల పట్టణంలో ప్రభుత్వ భూమి అనేకం కబ్జాలకి గురైందని, పేదలు ఉంటానికి గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వ యంత్రాంగం వెంటనే తొలగిస్తుందని, డబ్బున్న పలుకుబడి గల వ్యక్తుల చేతుల్లో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ముందుకు రాదని అన్నారు. గతంలో మనుబోతుల చెరువు దగ్గర తాత్కాలిక గుడారాలు గుడిసెలు వేసి నిరుపేదలు తమకు ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్నికి విన్నవించటం జరిగిందని, సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు నిరుపేదలమైన మేము గత ప్రభుత్వానికి అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నామని, రాస్తారోకో, ధర్నా, చావును కూడా లెక్కచేయకుండా నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు, గత ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీలను నెరవేర్చేలోపే ప్రభుత్వ మారిందని, అధికారులు మారిపోయారని మా బాధను పట్టించుకునే నాధుడు కరువయ్యడని ఆవేదన వ్యక్తపరిచారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా పేదరిక నిర్మూలన జరగకపోవడం అనేది బాధాకరమైన విషయం అని అన్నారు. చట్టాలు పలుకుబడి,డబ్బు ఉన్నోళ్లకు చుట్టాలుగా మారాయని, ప్రభుత్వ భూమిని లీజులకు డబ్బు, పలుకుబడి ఉన్న వాళ్లకు లీజుల పేర ఇచ్చే బదులు పేదలకు ఇస్తే పేదల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇల్లు నిర్మించి ఇవ్వాలని భద్రాచలం విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా ఆర్థిక పరిస్థితులను మా ఇబ్బందులను తెలియజేసి మాకు ఇంటి స్థలం ఇల్లు ఇప్పించగలరని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు మాట్లాడుతూ. ఇట్టి సమస్య నా దృష్టిలో ఉందని అర్హులైన పేదలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు కంచర్ల కుమారి, గద్దల కృష్ణవేణి, గుండె సుహాసిని, కొప్పుల నాగమణి, నీలాల కృష్ణవేణి.%ంఎ% ఫాతిమా.%ంఎ% సల్మా, సత్యవతి, మంగతాయారు, రాధ, నాగ దుర్గా భవాని, ఆశిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు కాని వారు నిరాశ చెందకండి

**- యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్...**



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 10/అక్షరం న్యూస్:- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం ఇవ్వడం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు అందించేటువంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే,ప్రజా పాలనలో ప్రజలందరూ ఉచిత విద్యుత్ కోసం,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి వారు ఎవరికైనా ఉచిత విద్యుత్తు పథకం అమలు కాకుండా జీరో బిల్లు రానివారు,గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు రాని లబ్ధిదారులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో(ఎంపీడీవో) ప్రజా పాలన సేవా కేంద్రమును ప్రతి మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది.కావున పథకం అమలు కానీ లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రజా పాలన దరఖాస్తు రసీదు,కరెంటు బిల్లు జిరాక్స్, ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్,గ్యాస్ సబ్సిడీ కోసం వీటితో పాటు గ్యాస్ కనెక్షన్ నెంబర్,కంపెనీ వివరాలను తెలియపరచు జిరాక్స్ ను జతచేసి ఆఫీసు నందు ఇవ్వవలెను,మరియు ఆరోజు దరఖాస్తు చేసుకొని నూతన లబ్ధిదారులు కూడా అప్లికేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైంది,ఎంపీ ఎన్నికల కోడ్ రానంతవరకు ఈ కార్యక్రమం జరుగుతుంది కావున లబ్ధిదారులు సంబంధిత ఆఫీసులో అధికారులను సంప్రదించవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు.

# కేసీఆర్ బొమ్మను చూపించి మాయ చేశాడు

- **ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో అత్యధిక ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే**
- **ఐదవ గ్యారెంటీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇండ్లు**
- **మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 10 /అక్షరం న్యూస్ : భద్రాచలం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఆదివారం నాడు సాయంత్రం భద్రాచలంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ మరియుప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ మంత్రి వర్యులకు వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలం మరియు మణుగూరుకు విచ్చేయుచున్నందున తెలంగాణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే మరియు ప్రియాంక గాంధీ బీద ప్రజలపై అభిమానంతో ఇచ్చిన ఆరు హామీలకు నాలుగు హామీలు ఇంతవరకు ప్రజల దరికి చేరిందని ఐదవ హామీ పేద ప్రజానీకానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం సోమవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పాదాల సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల సమక్షంలో బీద ప్రజలకు లాంచనంగా ప్రారంభించి అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు బీద ప్రజానీకానికి అత్యధికంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని దేశంలో అత్యధికంగా ఇల్లు కట్టించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాల లో అభివృద్ధి అనేది చాలా వెనుక పడిందని మరల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యంగా వెలుగొందడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 ప్రతి గ్రామంలో బీద ప్రజలను గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజల సమక్షంలో సెలెక్ట్ చేసి మొదటి విడతగా ప్రారంభించడం జరుగుతుందని ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పేద ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో పేద ప్రజలకు తప్పనిసరిగా ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఆయన అన్నారు. త్వరలో మొదటి విడతగా స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందిస్తున్నామని అలాగే గిరిజనులకు దళితులకు స్థలం లేని వారికి ఆరు లక్షల రూపాయలు అలాగే గిరిజనె తరులకు ఐదు లక్షల రూపాయలు అందించి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని యావత్ తెలంగాణలో ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది సంక్షేమ పథకాలు పేద ప్రజానీకానికి అందే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాజీ ఎంపీ బలరాం నాయక్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ మాజీ శాసనసభ్య లు పోదెం వీరయ్య డి ఆర్ డి ఓ విజయ్ చందన ఆర్డీవో దామోదర్ రావు ఐటిడిఏ యూనిట్ అధికారులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంలో మహిళలకు పురుషులతో సమానంగా హక్కుల కల్పన పర్వీన్ ముస్తఫా

- **మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి చైర్ పర్సన్: కాపు సీతాలక్ష్మి**
- **మహిళలు ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలి షీ టీం ఎస్.ఐ : రమాదేవి**
- **జమాఅత్ ఏ ఇస్లామి హింద్ కొత్తగూడెం మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.10/ అక్షరం న్యూస్‌బీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మునిసిపల్ చైర్ పర్సన్ పిలుపునిచ్చారు .కొత్తగూడెం జమాఅతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండల బాబుక్యాంప్ సింగరేణి పార్క్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిధులుగా హాజరైన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో సేవలు అందిస్తున్నారని. మహిళలను ప్రోత్సహిస్తే ఇంకా పెద్ద పెద్ద హోదాల్లో రాణిస్తారని ,అందుకు ఉదాహరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని జిల్లా కలెక్టర్ గా ఒక మహిళ రనిస్తున్నారని ,అలాగే పోలీస్ మరియు మంచి లాయర్లు ,అలాగే మున్సిపల్ వార్డుల్లో సైతం మహిళలు పురుషులతో సమానంగా రనిస్తున్నారన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని ముందుగా సాగాలన్నారు. కొత్తగూడెం షి టీం ఎస్.ఐ రమాదేవి మాట్లాడుతూ అన్ని రంగాలలో మన మహిళలు సాంకేతికతను అందిపుచ్చుకుని, ఆర్థిక స్వాలంబన సాధించాల్సిన అవసరం వు%శీ%దన్నారు. మహిళలు ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలని తద్వారా ఆర్థికంగా స్థిరత్వం సాధ్యం అవుతుంది అన్నారు. జె.ఐ. హెచ్

జిల్లా అధ్యక్షురాలు పర్వీన్ ముస్తఫా మాట్లాడుతూ ఇస్లాంలో మహిళలకు పురుషులతో సమానం గా హక్కులు కల్పించబడిందని , తండ్రి ఆస్తిలో కూతురికి సమాన హక్కు ఇస్లాం లో కల్పించబడిందని ఉద్భోదించారు. జమాఅత్ ఏ ఇస్లామి హింద్ పట్టణ ఉపాధ్యక్షురాలు షెహనాజ్ జహంగీర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జమాత్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో భాగంగానే మహిళల హక్కుల సాధనకు అన్ని విధాల జమాత్ సేవలు అందిస్తోందని అన్నారు. సింగరేణి సేవసమితి కార్యదర్శి మునిలా మాట్లాడుతూ మహిళలు స్వావలంబన సాదించేందుకు తమ సంస్థను ఉపయోగించు కోవాలని ,అందుకు సహకారాన్ని అందింస్తామన్నారు. .ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు షమీమ్ సుల్తాన మాట్లాడుతూ మన సమస్యల పై మనమే పోరాడాలని, మహిళలు అందరు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి కాంగ్రెస్ మహిళ కార్యదర్శి సరళ, జిల్లా న్యూస్ రిపోర్టర్ హిమశ్రీ, జమఅతే ఇస్లామి హింద్ సభ్యులు సఫురా, అస్మా బుతుల్, షాహీదా, ఇస్మత్ ఉన్నిసా, జాహెదా, రజియా , పెద్ద మొత్తంలో మహిళలు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్సతో క్రమశిక్షణ అలవడుతుంది

**నేటి పరిస్థితులలో బాలికలు, మహిళలు మార్షల్ ఆర్ట్ లో శిక్షణ పొందాలి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మార్చి.10/ అక్షరం న్యూస్‌బీ మార్షల్ ఆర్ట్స్ తో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని టీపీసీసీ సభ్యులు, ఓలంపిక్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు నాగా సీతారాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో కరాటే మాస్టర్ మొగిలి ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన 13 అంతర్రాష్ట మార్షల్ ఆర్ట్స్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ సీతారాముల మాట్లాడుతూ ఇటీవలి కాలంలో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి పరిస్థితులలో బాలికలు, మహిళలు శిక్షణ పొందాల్సిన అవసరం ఉందన్నారు. పోటీల్లో వివిధ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని వివిధ అంశాల్లో ప్రతిభ చాటారు. నిర్వాహకులు నాగా సీతారాములుకు శాలువా కప్పి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కరాటే మొగిలి, సీనియర్ జర్నలిస్ట్ సిమకుర్తి రామకృష్ణ, కాకటి బాబు, అంబేద్కర్ ఐటిఐ వెనిల్ కుమార్, ఉపాధ్యాయులు మద్దెల శివ కుమార్, పూనెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్ ఆర్ డైమండ్ హిల్స్ కమ్యూనిటీ హాల్లో నూతన అసోసియేషన్ ఎన్నిక



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 10/ అక్షరం న్యూస్ : కేఎన్ఆర్ డైమండ్ హిల్స్ కమ్యూనిటీ హాల్ లో సీతారాం దూళిపాల, కొండకళ్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కెఎన్ఆర్ హిల్స్ అసోసియేషన్ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలన్నారు. అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మి శ్రీ, ప్రధాన కార్యదర్శి భాస్కర్, ట్రెజరర్ గా మాణిక్య రెడ్డి, జాయింట్ ట్రెజరర్ గా హరీష్, జాయింట్ సెక్రెటరీ వినోద్, లేడీ రిప్రజెంటేటివ్ సమతలను, కేఎన్ఆర్ హిల్స్ కాలనీ వాసులందరూ అభినందించారు. కేఎన్ఆర్ హిల్స్ సమస్యల గురించి చర్చించారు. నూతనంగా ఎన్నికైన కెఎన్ఆర్ హిల్స్ అసోసియేషన్ వాళ్లు కాలనీ డెవలప్మెంట్ గురించి పనిచేస్తామని చెప్పారు.

## ఓబీసీ సామాజిక సమ్మేళనానికి తరలిరావాలి : రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 10/ అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఓబీసీ సామాజిక సమ్మేళనం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ కమిటీ హాల్లో సోమవారం సాయంత్రము 4 గంటలకు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఈ మేరకు బీజేపీ ఓబీసీ నాయకులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఆర్టిసి కార్మికులకు శుభవార్త తెలిపిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి



హన్మకొండ జిల్లా /హన్మకొండ డిపో /అక్షరం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికులకు 21% ఫిట్ మెంట్ పాటు పిఆర్సి పెంచుతూ జూన్ ఒకటి నుంచి అమలు చేసి తెలంగాణా రాష్ట్ర ఆర్టిసి కార్మికులకు లబ్ది చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించినాడు. పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో పరకాల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ బస్ డిపో దగ్గర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, డీసీసీ వీవర్స్ సెల్ చైర్మన్ దాసరి బిక్షపతి, రాయపర్తి ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి గారు, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మాచబోయిన రాజు, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్,పట్టన వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మంద నాగరాజు,ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, సీనియర్ నాయకులు చిన్నలా గోనాథ్, మాజీ వార్డు సభ్యులు లక్కం వసంత-శంకర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, చందుపట్ల రాజిరెడ్డి,సూర సతీష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి సదన్ కుమార్,కొక్కిరాల తిరుపతి రావు, ఉడుత సంపత్, బొచ్చు మోహన్, బొచ్చు అనంత్,దామ అనిల్,జలారపు కిరన్, మానీక్యమ్మ,మంద శ్యాం, దాసరి రమేష్, మడికొండ సంపత్, చంగల్,ఒంటేరు రవికుమార్,వీర్ల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా, క్యాన్సర్ బాధితుల కోసం రక్తదాన శిభిరం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 10/ అక్షరం న్యూస్ : తలసేమియా, క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నదీమ్, వినయ్‌రెడ్డి, రాధాకృష్ణలు అన్నారు. ఆదివారం తలసేమియా, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికోసం హైదరాబాద్‌లో అతిపెద్ద రక్తదాన శిబిరంను గుడిమల్కాపూర్ కింగ్స్ ప్యాలెస్ లో అబు ఐమల్, టీఎస్ సీ ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 1000 మంది దాక రక్తదానం చేసి తమ దాతృత్వం, సమాజం పట్ల వారి భాధ్యత తెలియజేశారు.ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు 36 వ సారి రక్తదానం చేసినందుకు అందరు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యస్.గుప్త,అబు ఐమల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన వైపాళ్యలను ఎండకట్టిన
# పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా






- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.
- ప్రజాపాలనాపై దృష్టి పెట్టండి..పార్టీ ఫిరాయింపుల మీద కాదు.
- పార్టీ మారినవారితో ఎలాంటి నష్టం లేదు.
- బి.ఆర్.ఎస్.కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే ఊరుకునే ప్రసక్తే లేదు.
- బి.ఆర్.ఎస్.కార్యకర్తలు ధైర్యంగ ఉండాలి అండగా నేనుంటా.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత..పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి.

హన్మకొండ జిల్లా /పరకాల పట్టణం /అక్షరం న్యూస్ :పరకాల పట్టణంలోని పద్మశాలి భవనంలో పరకాల పట్టణ,పరకాల మరియు నడికుడ మండలాలకు చెందిన బి.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల కోసం పార్టీలు మారిన వారితో నష్టం లేదు,కొత్త వారికి అవకాశాలిస్తాం.నాయకులు,కార్యకర్తలు ధైర్యం ఉండాలి,మీకు అండగా నేనుంటాను.ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది,ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.పార్టీలు మారిన వారు ఎందుకు మారామా అని పచ్చాత్తాపం పదేరోజులు త్వరలోనే ఉన్నాయి,ప్రస్తుత ఎమ్మెల్యే గారికి పరకాలలో అభివృద్ధి కనిపిస్తలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నాడు.బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలన్నాడు.

ప్రజాపాలనపై దృష్టి పెట్టి మీరిచ్చిన హామీల అమలకు కృషిచేయండి..పార్టీ ఫిరాయింపులకు కాదు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు తక్కువగా ఉన్నాయి.. కెనాల్ ద్వారా సాగు నీళ్లు ఇచ్చే పరిస్థితులు లేవని, రైతులు బోర్లు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గారు నిన్న కోనాయిమాకుల ఎత్తిపోతల పథకం సమీక్షలో చేసిన వాఖ్యలతోనే తెలువకనే తెలుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఏంటో కాంగ్రెస్ పాలన అంటేనే దగా అని, అన్ని వర్గాలను మోసం చేస్తుతుంది.రైతుల ధాన్యానికి ఇచ్చే బోనస్, రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతుబంధు.. ఇలా అన్నింటా మోసలే అన్నాడు. రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే రైతాంగానికి నీళ్లందించి ఆదుకోవాలి.కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే ఏదో రకంగా తమకు నీళ్లను అందించేవారని ప్రజలు నేడు భావిస్తున్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.420 హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్‌ను నిలదీసి అడగాలి.. ప్రజాక్షేత్రంలో నిలబెట్టి నిలదీయాలి అని ప్రశ్నించడు.మనం ప్రశ్నించకపోతే ఐదేండ్లు ప్రజలను మోసం చేసుకుంటూ పోతారు.ఎండిన ఆకుల రాలిపోతేనే కొత్త ఆకులు వస్తాయి.పార్టీ నుండి వెళ్ళే వాళ్ళను వెళ్లనివ్వండి పరకాల జరిగిన అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యే గారికి కనిపిస్థలేదట అన్నాడు. పరకాలలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేక శిలాఫలాఖాలు ధ్వంసం చేస్తున్న నీచ సంస్కృతి కాంగ్రెస్ ది,నేడు బి.ఆర్.ఎస్.ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులన్నీ రద్దు చేసిందెవరు.మీకు చిత్తశుద్ధి ఉంటే గృహలక్ష్మి బిల్లులు ఇవ్వడి,వంద పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తియండి.ఆర్డీవో,ఎమ్మార్వో లకు కరెంటివ్వండి.రైతులపై మీకు నిజమైన ప్రేమ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు చేసి ఎండిపోతున్న పంట పొలాలకు నీరివ్వండి.కాంగ్రెస్ నేతల దొంగ ప్రచారాలను నిలదీయాలి' అని కార్యకర్తలకు పిలుపునిచ్చాడు.పార్లమెంటు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నాడు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ,పరకాల మరియు నడికుడ మండలాల ఎంపిలు,జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,సభ్యులు,పరకాల పట్టణ,పరకాల, నడికుడ మండల %ు% గ్రామ %ు% అనుబంధ కమిటీల అధ్యక్షులు,కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 10/ అక్షరం న్యూస్ : వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్య అన్నదానము మధ్యాహ్నం 12 గంటల నుంచి వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మణికొండ వాసులు పాల్గొని అన్న ప్రసాధమును స్వీకరించారు. అన్నదానంలో స్థానికులు పాల్గొని భోజనం చేయడం సంతోషంగా ఉందని వాసవి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓలం యాదగిరి తెలిపారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో ఆస్తి పన్ను పరిష్కార వేదిక




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 10/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను పరిష్కార వేదికను ఆదివారం నిర్వహించారు. అందులో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పాల్గొని పలు ఆస్తి పన్నుల పరిష్కార వేదికలో పలు ఆస్తి పన్ను సమస్యలను డీసీ పరిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను పరిష్కార వేదికలతో ప్రజలు తమ ఆస్తి పన్ను సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

## పేకాట స్థావరాల పై దాడి... పేకాటరాయుళ్ల అరెస్ట్...

- నగదు, సెల్ ఫోన్లు, బైక్ లు, కార్లు స్వాధీనం...
- చాకచక్యంగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్ బృందం...

బచ్చన్నపేట/మార్చి10/అక్షరం న్యూస్:



బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేటలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడి చేశారు. గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఐఓపి కరుణాకర్, ఎస్సై మీ శరత్ లు బచ్చన్నపేట ఎస్సై సతీష్ తో కలిసి అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.... బచ్చన్నపేట మండలంలోని పొచ్చన్నపేట గ్రామానికి చెందిన నర్రా వెంకటరెడ్డి వ్యవసాయ బావి వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు 13 మంది పేకాటరాయలను అదుపులోకి తీసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కు చెందిన కమిటికారి అరుణ్, దాసి సంతోష్, ఎండి జైనుద్దీన్, కమిటికారి వెంటేష్, గూడుకుంట్ల ప్రవీణ్ కుమార్, సందుల సురేష్, భువనగిరికి చెందిన కట్టెకొమ్ముల సాగర్ రెడ్డి, జనగామ కు చెందిన గడ్డం ధనరాజ్, పెంబర్తి కి చెందిన ఇట్టబోయిన వెంకటేశ్వర్లు, గోదాల వంశీదర్ రెడ్డి, మాచర్ల బాలకృష్ణ, లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన బొడ్డు కర్నాకర్ లు నిందితులుగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి రూ. 1 లక్ష 26 వేల నగదు, 12 మొబైల్ ఫోన్లు, 4 కార్లు, ఒక బైక్ తో పాటు పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు. ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.



# పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





హన్మకొండ జిల్లా /టీచర్స్ కాలని /అక్షరం న్యూస్ :వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ 60 వ డివిజన్ టీచర్స్ కాలని ఫేజ్-%××% కాలనిని సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసాడు. ఈ సందర్భంగా టీచర్స్ కాలని ఫేజ్-%××% డెవెలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం నాయిని రాజేందర్ 40 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసాడు. సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కి తోడ్పడుతానని, డివిజన్ కు సంభంచిన సమస్యల పరిష్కారినికి కృషి చేస్తనని అన్నారు. డివిజన్ ను అభివృద్ధి పథంలోకికి తీసుకెల్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ. నాగ రాజు, డివిజన్ అద్యక్షుడు అనుకోటి పున్నం, మండల సమ్మయ్య, నాయిని లక్ష్మా రెడ్డి, కాలని కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం

### హన్మకొండ 31 వ డివిజన్ లో పలువురు బిఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

20 లక్షల అభివృద్ధి పనులతో డివిజన్లో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హన్మకొండ 31 వ డివిజన్ శాయంపేటలో పలు అబివృద్ధి పనులకు శంకు స్తాపనలు చేసాడు. డివిజన్ లో పలు కాలనీలు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సుభాష్ బొమ్మ నుండి గొళ్ళ వాడ సిసి రోడ్డు నిర్మాణానికి 20 లక్షల నిధులతో అభిరుద్ధి పనులకు శంకు స్థాపన చేయడం జరిగింది. అనంతరం డివిజన్ కు చెందినా పలువురు బిఆర్ఎస్ నాయకులు వరంగల్ పశ్చిమ ఏం.ఎల్.ఎల్. నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సత్తు సుభాష్, వల్లపు దేవేందర్, వేల్దండి శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, పిండి కుమార్, జి. సత్యనారాయణ, జి. మధు సుధన్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజయ్య యాదవ్, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు , సీనియర్ నాయకులు సత్తు రమేష్, వేల్దండి రమేష్, కనుకుంట్ల కృష్ణ, ముప్పా వేణు, బండారు మురళి, పిండి రమేష్, గంద్రాతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు,





## కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికార దాహం తప్ప రైతులను పట్టించుకునే పరిస్థితి లేదు

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికార దాహం తప్ప రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని, గత ప్రభుత్వంలో పంటలకు ఎండిపోకుండా నీళ్లు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి పెద్దపల్లి బి.ఆర్.ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికార దాహం తప్ప రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని, గత ప్రభుత్వంలో పంటలకు ఎండిపోకుండా నీళ్లు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వమని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని సాకులు చెప్పడంతప్ప రైతులకు నీళ్లు ఇచ్చే చిత్తశుద్ధి లేదని రానున్న రోజుల్లో పంటలకు నీళ్లు ఇవ్వకపోతే రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వసంత, మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి



**మంత్రి తుమ్మల**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 10 /అక్షరం న్యూస్ :/

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం రఘునాథపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రఘునాధపాలెం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మండలం లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజల కు జవాబుతారితనంగా ఉండాలన్నారు. మండలంలో భూములు సర్వే కోసం రైతులు దరఖాస్తు చేసుకుంటే సర్వేలు పూర్తి చేయాలన్నారు. జీరో కరెంట్ బిల్లు కోసం ఎవరైనా అర్హులు ఉంటే వారికి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పనుల ప్రతిపాదనలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ పంపించాలని సూచించారు. గతంలో మండలం నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు. సమీక్ష సమావేశానికి ఏ శాఖల అధికారులు రాలేదు హాజరు పట్టికను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య గౌరీ జడ్పిటిసి ప్రియాంక కాంగ్రెస్ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి మానుకొండ రాధా కిషోర్ రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ ఇంచార్జ్ మూడో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మహిళ మృతి



మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 10 (అక్షరం న్యూస్) గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో నేతకానీ కాలనీ చెందిన రాజం ముత్తమ్మ వయస్సు 80 అనారోగ్యం తో ఆదివారం సాయంత్రం 2 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే "వర్ధంతి"

**-చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కంచర్ల రవి గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 10 (అక్షరం న్యూస్): భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాద్యాయురాలు మహిళ విముక్తి ఉద్యమానికి మార్గదర్శకురాలు సత్య శోధనకు,సత్యసాదనకు ప్రతీక గా సావిత్రి భాయి పూలే బాల్య వివాహం చేసుకున్న స్త్రీ, భర్త మహాత్మ పూలే ప్రోత్సాహం తో స్వతహాగా చదువుకున్న, బహుజన పేద మహిళల కోసం పాఠశాలలు స్థాపించి మహిళా సేవా మండల్ నెలకొల్పి నిరుపేద మహిళలకు ధైర్యాన్ని నూరిపోసి జ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మార్గదర్శి గా ఎన్నో అవమానాలు,ఆటంకాలు ఎదురైనా నిరుత్సాహ పడకుండా ముందుకు సాగారని ఆమె జీవితం ఆదర్శవంతం, సేవ జాతికి స్ఫూర్తివంతం మని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు నవీన్, రవి, రాకేష్, స్వామి, జగన్, వంశీ, పవన్, గణేష్, నరేష్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి నివాళి



ఓగద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి10/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో శ్రీమతి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత మనువాదనిచ్చిన మెట్ల కుల వ్యవస్థ సమాజంలోని అమ్మకు అక్షరాన్ని దూరం చేసిన అమానవీయ నాగరికత సమాజంలో అమ్మకు అక్షరము నేర్పి అణగారిన ప్రజల యొక్క ఆత్మగోషణ సమాజానికి తెలియజేసినటువంటి సామాజిక సంఘ సంస్కర్త చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు భారతజాతి ఎంత రుణపడి ఉన్నది. అట్టి అమ్మకు నేడు ఘనంగా నివాళులర్పించడం ప్రథమ కర్తవ్యం ఆ తల్లి అక్షర ఉగ్గుపాలే నేటి సమ సమాజంలో ఆకాశంలో సగముగాను అన్ని రంగాల్లో నేటి మహిళలు సమాజ అభివృద్ధికి పాటుపడుతున్నరు అంటే సావిత్రి భాయ్ ఎనలేని త్యాగమే. అలాగే మాల మల్లికార్జున మాట్లాడుతూ పట్టణంలో మహనీయుల విగ్రహాల కొరకు స్థలం కేటాయించి,వాటిని ప్రతిష్టించాల్సిన అవసరము ఎంతైనా ఉందని చైర్మన్ గారికి విన్నవించారు. అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు మధ్యలో పున ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న మాజీ యంఈఓ మేరమ్మ,పౌరహక్కుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి,బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు మారెప్ప,టిఆర్ఎస్వి జిల్లా నాయకులు మల్లికార్జున, టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్,మాజీ టిడిపి అంజిబాబు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాగరాజు,సీనియర్ నాయకులు ఆంజనేయులు, ప్రభాకర్,డాక్టర్ రాజు,శాస్త్రి, తాపీ కార్మికులు బొగ్గుల ప్రకాశం ప్రసాద్,టిఆర్ఎస్ నాయకులు అన్ని ప్రజాసంఘాల నాయకులు పార్టీల నాయకులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో గాజు పెంకుతో దాడి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 10/అక్షరం న్యూస్ :/

ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వరుని జాతరలో ఇద్దరు యువకులు మధ్య మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ యువకుడిని మరో యువకుడు గాజు పెంకుతో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రమణ పుట్టకు చెందిన ధరావత్ అర్జు మహబూబాద్ కు చెందిన రాజేష్ ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో రాజేష్ ధరవత్అర్జు ను ఎడమవైపు పొట్టలో పొడవడంతో రక్తస్రావం అయ్యి కింద పడిపోయారు. పోలీసులు 108 ద్వారా ఖమ్మం గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. గాయపడి యువకుడికి మూడు కుట్లు వేశారు. ప్రాణాపాయ స్థితి ఏమీ లేదని డాక్టర్లు తెలిపారు. దాడికి పాల్పడిన రాజేష్ ను ఖమ్మం రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పేద మహిళకు వైద్య ఖర్చులు మంజూరు చేయించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం/ తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని స్థానిక 46 వడివిజన్ లో నివాసం ఉంటున్న గవ్వల వీరమ్మ తీవ్ర వెన్నుపూస వ్యాధితో బాధపడుతున్న ఆమె వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బాణాల లక్ష్మణ్ ను సంప్రదించగా ఆయన వెంటనే స్పదించి సమస్యను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి వారి కుటుంబ పరిస్థితిని అర్దం చేసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ ఖర్చు 2న్నర లక్షల రూపాయలు ఎల్ఓసి ద్వారా మంజూరు చేయించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ అపద వచ్చిన స్పందించి ఆదుకొనే విధానం పేదల పట్ల చూపించే పట్టు దల వారి పని తీరుకు నిదర్శనం. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బాదా పడుతున్న మాకు వైద్యం చేయించుకొలేక చావే శరణ్యం అనుకుంటున్న దశలో దేవుడి రూపం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదుకున్నారు. వారికి ఎల్లప్పుడూ మా కుటుంబం రుణ పడి వుంటుంది. ఇలాంటి మంత్రి దొరకడం ఈ జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, డివిజన్ నాయకులు మరాటీ బీరేష్,దయ్యాల నాగేశ్వర రావు, ఏమ్మే రామకృష్ణ, రేగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారులు మంజూరు...





## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం/ వైరా మార్చి 10 (అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించి, రూ.4318.70 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు నుండి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, రాఘువాపురం నుండి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో 1.70 కి.మీ. రోడ్డు విస్తరణ పనులకు, రాఘువాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 280 లక్షలతో 3. కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డుకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 320 లక్షలతో 2.50 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన, బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆళ్లపాడు నుండి గోవిందాపురం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ. మేర నిర్మించనున్న నూతన బి.టి. రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85లక్షలతో 5 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు. రూ. 422.15 లక్షలతో గోవిందాపురం నుండి మోటమర్రి వరకు 4.60 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, రూ. 539.50 లక్షలతో ఆళ్లపాడు నుండి నారాయణపురం 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, అనంతరం ముదిగొండ మండలం వనంవారి క్రిష్ణాపురం గ్రామంకు చేరుకొని గోకెనపల్లి వెంకటాపురం చిరుమర్రి వనంవారి క్రిష్ణాపురం జగన్నాదపురం ఆర్.అండ్.బి. రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. రూ. 4318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. అనంతరం చింతకాని మండలంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ. రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహాచర మంత్రివర్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ. చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్.డి.ఓ. జి.గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నాగసాధువులా తమన్నా



మార్చి 10 (అక్షరంన్యూస్)

ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఓదెల 2'చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి.. ఒక దండము, మరో చేతిలో ధమరుకం, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతం అనేలా తమన్నా దర్శనమిస్తోంది. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. తమన్నా విషయంలో ఇది అన్ బిలివబుల్ మేకోవర్ అనే చెప్పుకోవాలి. ఈ ఏజ్ హీరోయిన్లలో ఏ హీరోయిన్ కూడా ఇలా కనిపించింది లేదు. ఈ ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంటూ.. శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ అనేలా ఉంది. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. ÷ఎఈచీ సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతున్నాయని, 'ఓదెల 2' కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేయబోతున్నారని మేకర్స్ తెలుపుతున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు. కాగా.. సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# వైవిధ్యంగా గామి మూవీ

### కథాకథనం కోసం దర్శకుడి ఆరాటం




మార్చి 10 (అక్షరంన్యూస్)

విశ్వక్ సేన్ వైవిధ్యం వున్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు. అలాంటి వైవిధ్యమున్న సినిమా 'గామి' అని విశ్వక్, చిత్ర నిర్వాహకులు చెబుతూ వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రచారాలు కూడా విరివిగా చేశారు, ప్రచార చిత్రాలు చాలా ఆసక్తికరంగా కూడా వున్నాయి. ఈ సినిమా పూర్తి చేయడానికి సుమారు ఐదేళ్లు పట్టింది. ఈ సినిమాతో విద్యాధర కాగిత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా కోసమని ఎక్కడో హిమాలయాల్లో మంచు బాగా కురిసే ప్రాంతాల్లో షూటింగ్ చేయడం, కొన్నిసార్లు ప్రత్యేకమైన ఋతువులకోసం ఎదురుచూడటం వంటివి చేయడంతో సినిమా పూర్తి చేయడానికి చాలా కాలం పట్టిందని చెబుతున్నారు. ఇందులో విశ్వక్ సేన్ అఘోరా పాత్రలో కనపడనున్నారని ప్రచారాల్లో చెప్పారు. చాందిని చౌదరి కథానాయికగా నటించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని థియేటర్లలోకి వచ్చింది. శంకర్ (విశ్వక్ సేన్) ఒక అఘోర, అతనికి మానవ స్పర్శ, అంటే ఇంకొక మానవుడిని ఎవర్ని ముట్టుకున్నా అతనికి అదొక రకమైన వ్యాధి వచ్చి చనిపోతాడు. శంకర్‌కి ఉన్న ఈ వ్యాధికి మందు హిమాలయాల్లోని త్రివేణి సంగమం దగ్గర ఉండే ఒక మొక్కలో ఆ ఔషధం ఉంటుందని, ఆ ఔషధం తీసుకుంటే శంకర్ వ్యాధి నయమవుతుందని స్వామిజీ చెప్తాడు. ఈ మొక్క కూడా 35 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని.. ఆ సమయంలోనే ఆ మొక్కని తీసుకురావాలని చెప్తాడు. జాహ్నవి (చాందిని చౌదరి) ఒక డాక్టర్, రీసర్చ్ కోసం అదే ఔషధం కోసం ప్రయత్నం చేస్తుంది. శంకర్‌ని ఆ హిమాలయాలకి తీసుకువెళతానంటుంది. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఒక గ్రామంలో దుర్గ అనే దేవదాసి తన కుమార్తె ఉమతో ఉంటుంది. ఆమెకు దేవదాసి నుండి తప్పించేస్తారు, కుమార్తెని దేవదాసిగా చేయాలని చూస్తారు. ఇంకోవైపు ఒక లేబరేటరీలో మనుషుల మీద వివిధ రకాలైన భయంకరమైన పరీక్షలు చేస్తూ ఉంటారు, అక్కడి నుండి ఒక అబ్బాయి తప్పించుకొని బయటపడతాడు. ఈ మూడు కథలు ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా జరుగుతూ ఉంటాయి. శంకర్‌కు ఆ ఔషధం తీసుకురావడంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? చివరికి సాధించాడా? జాహ్నవి ఏమైంది? దేవదాసి కుమార్తె తప్పించుకొని ఎక్కడికి వెళ్లింది? బయటపడిన కుర్రాడు ఏమయ్యాడు? ఇవన్నీ 'గామి' సినిమాలో తెరకెక్కించారు. తెలుగు సినిమాలో ఒక వైవిధ్యమైన కథ చెప్పాలని, సినిమా అంటే వ్యాపార విలువలే కాకుండా ఒక మంచి కథ కూడా చెప్పాలని ఈ చిత్ర దర్శక నిర్మాతలు ప్రయత్నం చేసారు. ఇక తెరమీద ఒక్కో సన్నివేశం చాలా అద్భుతంగా కనిపిస్తూ ఉంటుంది. అందమైన ఆ మంచు ప్రదేశాలు, ఆ కొండలు, ఆ పర్వతాలు, ఔషధం కోసం శంకర్ పడే పాట్లు, సాహసాలు, సంఘటనలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. దర్శకుడు చాలా తెలివిగా కథనాన్ని అల్లుకున్నాడు. శంకర్‌కి ఎందుకు మానవ స్పర్శ తగలకూడదు.. తగిలితే ఏమవుతుంది అనే విషయాన్ని దర్శకుడు చివరివరకు ఆసక్తిగా కొనసాగించాడు. మరోవైపు గ్రామాల్లో జరిగే దేవదాసి సంప్రదాయం ఎంత కఠినంగా ఉంటుందో చూపించాడు. అలాగే మనుషుల మీద ప్రయోగాలు చేసే శాస్త్రవేత్తలు వాళ్ళ మధ్యలో కొంతమంది మనుషులు ఏ విధంగా నరకయాతన పడుతున్నారనేది చాలా బాగా చూపించాడు. ఈ సినిమాలో మాటలు తక్కువగానే ఉన్నప్పటికీ.. అవే చాలా ఆలోచింపజేసేలా ఉంటాయి.ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా ఉందంటే అందుకు చాయాగ్రహణం చాలా ముఖ్యం చాలా బాగా చూపించారు. దానికి తోడు నేపథ్య సంగీతం బాగా తోడై సినిమా ఇంకో లెవెల్‌కి వెళ్లడానికి ఉపయోగ పడింది. వీటన్నింటిని జనరంజకంగా మలిచినందుకు దర్శకుడిని అభినందించాలి. ఇక నటీనటుల విషయానికి వస్తే విశ్వక్సేన్ శంకర్‌గా మంచి నటనను ప్రదర్శించాడీ సినిమాలో. శంకర్ పాత్రలో మమేకం అయిపోయాడు. సినిమాలో మనకి నటులు గుర్తుకురారు పాత్రలే గుర్తుంటాయి. హీరోయిన్ చాందిని చౌదరి చాలా చక్కగా నటించింది. తెలుగమ్మాయిలు మంచి పాత్రలు వస్తే ప్రతిభ చూపిస్తారని చాందిని.. జాహ్నవి పాత్రలో నిరూపించింది. అభినయ దుర్గగా, ఉమగా వేసిన అమ్మాయి చాలా బాగా చేశారు. శంకర్ అనే ఒక అఘోర తనెవరో.. ఎక్కడి నుండి వచ్చాడో తెలుసుకోవాలని చేసే ప్రయాణంలో ఎదురైన భావోద్వేగ సంఘటనల ఆధారంగా మలచిన చిత్రం. ఆ లాబరేటరీ పరీక్షలవి ప్రేక్షకులకి అర్థం కాకపోవచ్చు. వాటిని పక్కన పెడితే.. వైవిధ్యం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా ఖచ్చితంగా నచ్చుతుంది.

# కామెడీ టైమింగే నన్ను ఆకట్టుకుంది

### భర్త జాకీ భగ్నానీపై రకుల్ ప్రీత్ కామెంట్



మార్చి 10 (అక్షరంన్యూస్)

వివాహమైన తర్వాత తొలిసారి తన భర్త జాకీ భగ్నానీ గురించి మాట్లాడారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . అస్సాం వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జాకీ తనకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ చాలా ఎక్కువని చెప్పగా, పక్కనే ఉన్న రకుల్ అది నిజమేనన్నారు. ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. 'జాకీ మంచి మనసు, హాస్య చతురత కలిగిన వ్యక్తి. అతడిలోని కామెడీ టైమింగే తొలుత నన్ను ఆకర్షించింది. తను ఎప్పుడూ సరదాగా ఉంటాడు. చుట్టూ ఉన్నవాళ్లు సంతోషంగా ఉండేలా చూస్తాడు' అని ఆమె అన్నారు. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ హిందీ పరిశ్రమలో ఇటీవల దశాబ్దకాలం పూర్తి చేసుకున్నారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో కామన్ ఫ్రెండ్స్ వల్ల బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. గత మూడేళ్ల నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఫిబ్రవరి 21న వీరి పెళ్లి జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్స్‌లో జరిగిన వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. వివాహం అనంతరం ఇటీవల అస్సాం టూర్‌కు వెళ్లారు. అక్కడి ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అస్సాం స్టేట్ ఫిల్మ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** వెల్గటూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 -08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు చదువుకున్న సమయంలో పొందిన అనుభవాలను గుర్తుకు చేసుకున్నారు. భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా ఒకరికొకరం సహాయం గా, తోడుగా ఉందామని తీర్మానించుకున్నారు. రోజంతా ఒకరికొకరు ఆనందంగా ఆడుతూ, పాడుతూ గడిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాజయ్య, ఉపాధ్యాయులు శంకర్ శర్మ, శ్రీనివాస్, నల్లగొండయ్య , రామ్ చందర్, చంద్రమౌళి, గణేష్, జోగం శ్రీనివాస్, నాగుల రమేష్, షఫీ, అండలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహారావు...



**ఖమ్మం/వైరా మార్చి 10 (అక్షరంన్యూస్):** వైరా మండలంలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తెనపల్లి నరసింహారావు ఆదివారం మొక్కు చెల్లించుకున్నాడు. వైరా శాసనసభ్యులుగా మాలోతు రాందాస్ ఎమ్మెల్యేగా గెలిస్తే పోతులూరు వీర బ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో మొక్కు చెల్లిస్తా అని ముసలిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు సత్తెనపల్లి నరసింహారావు మొక్కుకున్నారు. శివరాత్రి సందర్భంగా పెనుబల్లి మండలం మండలపాడు గ్రామంలో పోతులూరు వీర బ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో నరసింహారావు ఘనదీపంనెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా తిరిగి మొక్కును చెల్లించారు. ఎమ్మెల్యేగా రాందాస్ నాయక్ గెలుపొందటం సంతోషకారణమన్నారు. ఆయన ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి సిపిఐ(ఎం) నిరసనను విజయవంతం చేయండి..

**- సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్**



**ఖమ్మం/ వైరా మార్చి 10 (అక్షరంన్యూస్):** సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కోరారు. ఆదివారం సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులను భారిగా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టినప్పుడు పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపాలిటీ కమీషనర్ వేణు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేడు అదికంగా విధించిన ఇంటి పన్నులను సవరించకుండా యదావిధిగా ఇంటి పన్నుల వసూలు కొనసాగిస్తూ మాట తప్పారని విమర్శించారు. అధికంగా విధించిన ఇంటి పన్నులను సవరించే వరకు పన్నుల వసూలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 11 గంటలకు వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరుగు నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి..

**- కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అశేషంగా తరలిరావాలి..**
**- మంత్రి పొంగులేటి పిలుపు..**



**ఖమ్మం/ తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో ఈనెల 11న మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాములోరిని దర్శించుకుంటారని, ఆ తర్వాత అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో ప్రజాదీవెన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని, తాజాగా ఐదో గ్యారంటీకి సీఎం శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన..తుమ్మల యుగంధర్

**ఖమ్మం/తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ని మర్యాద పూర్వకంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని మసీదులకు మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుధ్యం పాటించాలని,అదే విధంగా రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనీ అంతే కాకుండా నగరంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలక్టర్ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశ్రీఫ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






**- అదిగదిగో... వచ్చేసింది రమజాన్ మాసం.."**
**- పరస్పర సోదర భావం ,సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పరిఢవిల్లడానికి ఈ మాసంలో ఉపవాసాలు**
**- ఈ నెలలోనే ఓ మహారాత్రిలో దైవ గ్రంథమైన దివ్య ఖురాన్ అవతరణ ప్రారంభమైంది**
**- రమజాన్ మాసంలో పాటించిన క్రమశిక్షణను స్ఫూర్తిగా తీసుకొని జీవితం సాగించాలన్నదే రమజాన్ లక్ష్యం....**
**- "జమాఅతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర మాజి ఊపాధ్యక్షురాలు అయేషా సుల్తాన"**

**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం /మార్చి.10/ అక్షరం న్యూస్:** అదిగదిగో... వచ్చేసింది రమజాన్ మాసం... ద్విగు ణీకృత ఉత్సాహంతో మన చెంతకు చేరుతోంది. మనల్ని అల్లాహ్ పట్ల ప్రియతమ దాసులుగా తీర్చిదిద్దడానికి, మన విశ్వాసాన్ని బలపరచడానికి అల్లాహ్ యెడల మనకున్న ప్రేమను అన్ని విధాల వ్యక్తపరుచుకునే సకల మార్గాలను మనకు ప్రసాదించడానికి... రమజాన్ మాసం వచ్చేసింది.

**- అన్ని మాసాల కంటే... అత్యంత ఘనమైన మాసం ఈ రమజాన్ మాసం.**

రమజాన్‌జి అన్ని మాసాల కంటే... అత్యంత ఘనమైన మాసం ఈ రమజాన్ మాసం. రమజాన్... నెల రోజుల పండుగ. ప్రపంచంలోని ముస్లిమ్ కాక ముస్లిమేతరులు కూడ ఈ రమజాన్ నెలను స్వాగతిస్తారు. రమజాన్ పండుగను ప్రారంభ సూచికగా ప్రతి గ్రామంలోని, ప్రతి పట్టణంలోని మసీదు మినార్లకు రంగులతో.. విద్యుత్ దీపాలతో దేదీప్య మానంగా, శోభాయ మానంగా అలంకరిస్తూ.. భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మానవుల్లో దైవభీతిని జనింపజేయ డానికి, వారిలో పరస్పర సోదర భావాన్ని పెంపొందించడానికి... సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పరిఢవిల్లడానికి ఈ మాసంలో ఉపవాసాలు. అదనపు నమాజులతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకొని వుంటుంది. ఎటు చూసినా భక్తి తత్పరతలు కన్పిస్తాయి. మస్జిద్లు పూర్తిగా నమాజీలతో కళకళలాడు తుంటాయి.

**- ఉవ్విళ్ళూరుతున్న అంతరాత్మ తపనకు సమాధానమే ఈ రమజాన్ నెల**

త్యాగం, సహనం, స్థయిర్యం, నిగ్రహం నర నరాల్లో జీర్ణించుకు పోవాలని, ఉచ్ఛ్వాస-నిశ్వాసాల్లో కరిగి పోవాలని ఉవ్విళ్ళూరుతున్న అంతరాత్మ తపనకు సమాధానమే ఈ రమజాన్ నెల. దైవ ప్రవక్త (స.అ.సం.) రమజాన్ మాసాన్ని 'షహరుల్ మవాసాత్" అని అంటారు. 'మవాసాత్ అంటే... సానుభూతి చూపడం). అంటే... ఈ మాసంలో ప్రజలు ఒకరికొకరు సహాయ సహాకారాలు అందించుకునేలా తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ మాసంలో దైవభీతి భావనలు జనించి దైవ విధేయతకు అలవాటు పడితే... సమాజం సకల రుగ్మతల నుంచి సురక్షితంగా ఉండగలుగుతుందని ముస్లింలు నమ్ముతారు.

" రమజాన్ మాసంలో ముస్లింలంతా ఉపవాసవ్రతంతో పాటు 'సదా?' 'ఫిత్రా' వంటి దానధర్మాలు చేస్తారు. 'ఫిత్రా' అనేది పేదసాదల హక్కు కాబట్టి 'ఫిత్రా' చెల్లించే స్తోమత వున్న ప్రతి ముస్లిం రమజాన్ మాసంలో తప్పని సరిగా ఫిత్రా చెల్లించాలి."

**- దివ్యఖుర్ఆన్ అవతరణ ప్రారంభమైన నెల రమజాన్**

సమస్త మానవాళి మార్గదర్శకం కోసం, మనుగడ కోసం నిర్దేశించిన దైవ గ్రంథాలన్నీ ఈ రమజాన్ మాసంలోని అవతరించ బడ్డాయి. ఇది దివ్యఖుర్ఆన్ అవతరణ ప్రారంభమైన నెల. దైవం తన దివ్య వాణిని అంతిమ గ్రంథం రూపంలో అంతిమ సందేశ హరుని అవతరింప జేసేందుకు ఎన్నుకున్న నెల. ఈ నెలలోనే ఓ మహారాత్రిలో దైవ గ్రంథం అవతరణ ప్రారంభమైంది. కాబట్టే ఈ మాసము ప్రత్యేకతను, పవిత్రతను, గౌరవాన్ని సంతరించుకుంది.

పవిత్ర ఖురాను అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. ఋజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరు పరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి.

" ఇక నుండి రమజాను నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి. (దివ్య ఖుర్ఆన్ 2: 185)"

ప్రతి సమాజంలోనూ... మార్గభ్రష్టులైన మానవాళిని సంస్కరిం చటానికి... భూమిపై మానవజాతి పుట్టినది మొదలు అల్లాహ్ ఒక లక్షా నాలుగు వేల ప్రవక్తలను (లేదా) మరొక హదీసులో ఒక లక్షా ఇరవైనాలుగు వేల ప్రవక్తలను ప్రభవింపజేశాడు. ఆ ప్రవక్తల పరంపరలో చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం గారికి రమజాన్ మాసంలో అవత రించబడిన అంతిమ దైవ గ్రంథం దివ్య ఖుర్ఆన్. అందువలన దైవానికి కృతజ్ఞతగా ఆ మాసాన్ని భక్తి ప్రపత్తులతో గడుపుతూ చివరి గ్రంథమైన దివ్యఖుర్ఆన్ను క్షుణ్ణంగా పునశ్చరణ చేసు కుంటూ... ఈ రమజాన్ మాసమంతా దాసులు. విశ్వాసులు తమ ఆంతర్యాలను బాహ్యాలను దైవాభీష్ట మార్గంలో గడుపుతూ.. ప్రక్షాళన చేసుకుంటారు.

**-రమజాన్ మాసం రాగానే స్వర్గ ద్వారాలు తెరువబడతాయి దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం)**

రమజాన్ మాసం ఇలా ప్రళయ దినం వరకూ పుట్టిన మరణించిన దాసుల విశ్వాసులు జీవితాలను పునీతం చేస్తుంది. ఈ మాసంలో పాటించిన క్రమశిక్షణను స్ఫూర్తిగా తీసుకొని జీవితం సాగించాలన్నదే రమజాన్ లక్ష్యం. కాబట్టి రమజాన్ స్ఫూర్తిని అలాగే కొనసాగిస్తూ... అది ఇచ్చిన శిక్షను మిగతా కాలంలో కూడా ప్రతిబింబింప చేస్తే... నిజంగా ఈ పండుగ నిస్సందేహంగా ప్రతి రోజూ... ఆనందాన్ని పంచుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా ఉపదేశించారు. 'రమజాన్ మాసం రాగానే స్వర్గ ద్వారాలు తెరువబడతాయి. నరక ద్వారాలు మూసి వేయబడతాయి. (మరో ఉల్లేఖనం లో స్వర్గ ద్వారాలకు బదులు ఆకాశ ద్వారాలు, కారుణ్య ద్వారాలు అని ఉంది) షైతానులు బంధించబడతారు.' (ముత్తఫకున్ అలైహ్)

ఆయన చెప్పేదేమిటంటే... రమజాన్ నెలలో ఎన్ని సత్కార్యాలు చేయగలరో శక్తి వంచన లేకుండా చేయండి. స్వర్గ ద్వారాలన్నీ మీ కోసం తెరుచుకునే ఉన్నాయి. ఒక వేళ దానధర్మాల ద్వారా గుండా స్వర్గంలోకి వెళ్ళదలుచుకుంటే.. దానధర్మాల ద్వారం గుండానే వెళ్ళండి. ఖుర్ఆన్ పారాయణం ద్వారా ప్రవేశించదలిస్తే.. ఆ మార్గాన్నే వెళ్ళి స్వర్గంలోకి ప్రవేశించడానికి అవసరమయ్యే అన్ని మార్గాలు మీ కోసం తెరుచుకొని ఉన్నాయి. ఇప్పుడిక మిమ్మల్ని మీరు స్వర్గ ప్రవేశానికి అర్హులుగా తయారు చేసుకునే పని మీ చేతుల్లోనే ఉంది."

**- సంపదలో నిర్దేశిత భాగాన్ని నిరుపేదలకు, అవసరార్థులకు ఇచ్చి సహాయం చేయాలి**

ఇక రమజాను మాస ప్రత్యేకత, ప్రాశస్త్యానికి వస్తే... మానవ జాతి ఇహపర సాఫల్యానికై దారి చూపే అన్ని గ్రంథాలను దైవం రమజాను మాసంలోనే అవతరింప జేశాడు. అందువలన ఆ కృతజ్ఞతగా, ఆ మాసాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో... ఉపవాస నిష్ఠతో గడుపుతారు. గ్రంథాలలో చివరిది, అంతిమ గ్రంథమైన దివ్య ఖుర్ఆన్ ను క్షుణ్ణంగా పునశ్చరణ చేసుకుంటూ. పరులను ఆదుకోవటం, సంపదలో నిర్దేశిత భాగాన్ని నిరుపేదలకు, అవసరార్థులకు ఇచ్చి సహాయం చేయటం. ప్రత్యేక ఆరాధనలతో అంతరంగాలను నిర్మలంగా విశ్వాసులు, దాసులు తమ తమ ఆంతర్యాలను బాహ్యాలను దైవాభీష్ట మార్గంలో గడుపుతారు. అలాగే దైవం వైపుకు మరలడం వలన సమాజ వాతావరణ మంతా ఒక్కసారిగా మారిపోతుంది. ఎందుకంటే... తాము కేవలం దైవ ప్రసన్నత కోసమే రోజా వ్రతం పాటిస్తున్నామని వారికి బాగా తెలుసు. అందుకనే రమజాన్ ఉపవాసాలను అత్యంత శ్రద్ధాభక్తులతో పాటించాలని,

"ఉపవాసాలు ద్వారా మనిషిలో నిజమైన దైవభక్తి, దైవభీతి, సహనగుణం, పరోపకారం, జాలి, దయ, కరుణ, సానుభూతి లాంటి సాత్విక గుణాలు జనించాలని అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉపదేశించారు"

అలాగే ముఖ్యంగా ఈ మాసంలో ఎవరైనా ఉపవాసికి ఇఫ్తార్ చేయిస్తే.. అతడికి పాపాలనుండి మన్నింపు నరకాన్ని నుండి విముక్తి లభిస్తాయి. అయితే, రమజాన్లో కాకుండా.. వేరే దినాల్లో రోజా పాటించి నట్లయితే.. ఆ రోజా చాలా భారంగా అనిపిస్తుంది. కాకపోతే రమజాన్ ప్రత్యేకత ఏమిటంటే.. ఈ మాసంలో మొత్తం సమాజం ఒకే స్థితిలో ఉంటున్న కారణంగా ఒక్కొక్క మనిషికి లక్షలాది మంది సహాయం అందడం వలన వారి దైవభీతికి, సత్కార్యాభిలాషకు ఎంతో శక్తి లభిస్తుంది. రమజాన్ మాసం ఉపవాసాల మాసమే. అయితే... ఒకసారి మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా ఉపదేశించారు. "రమజాన్ మాసంలో ఉమ్రా చేయడం అంటే.. నాతో పాటు హజ్ చేసేంతటి పుణ్యాన్ని మూటగట్టుకోవడమే. (బుఖారి) "

విశ్వకారుణ్యమూర్తి మహనీయ ముహమ్మద్ (సఅసం) వారి సహవాసం లభించడమే మనకు మహాభాగ్యం. అలాంటిది, ఆయనతో పాటు హజ్ చేసే అవకాశం రావడం నిజంగా ఇది మన జన్మ సుకృ తంగా భావించవచ్చు. కాబట్టి రమజాన్ మాసంలో ఉమ్రా చేసి ప్రవక్త (సఅసం) వారి ప్రక్కన హజ్ చేసేంతటి పుణ్యాన్ని కూడ గట్టుకోండి. రమజాన్ మాసంలో ఒక మనిషి చేసే సత్కార్యాలు తనొక్కడికే కాకుండా.. అసం ఖ్యాక మంది చేసే సత్కార్యాలు కూడ కలగలసి విపరీతంగా వృద్ధి చెందుతాయి. అలాగే భౌతిక అవసరాలు వదులుకొని మస్జిద్లలో ఏకాంతంగా దైవ స్మరణలో.. దైవ సాన్నిధ్యంలో గడపడం వలన కూడా దైవ సామీప్యత ఏర్పడుతుంది. కాబట్టి ఒక మనిషి "నఫిల్ నమాజు" చేసినా, దాన ధర్మాలు చేసినా, అందులకు గాను ఇతర దినాల్లో ఫర్జ్ కార్యాలు నెరవేర్చిన దానితో సమానంగా పుణ్యఫలం లభిస్తుంది. అదే విధంగా రమజాన్లో ఒక వ్యక్తి విధిగా (ఫర్జ్) చేయవలసిన కార్యం... అయితే, అది నమాజు అయినా, జకాత్ అయినా, రోజా అయినా పాటించి నట్లయితే... అతనికి ఇతర దినాల్లో డెబ్బయి నమాజులు, డెబ్బయి సార్లు జకాతు, డెబ్బయి సార్లు రోజాలు పాటించినంత పుణ్యఫలం లభిస్తుంది.

"ఎవరైతే.. రమజాన్ మాసంలో తన సేవ కులు, నౌకర్లతో తేలిక పాటి పని తీసుకుం టాడో.. అలాంటి వ్యక్తిని దైవం నరకం నుండి విముక్తి కలిగిస్తాడు. "

ఈ మాసంలోని ప్రతిఘడియ, గౌరవం.. శుభాల ఖజానా ఇమిడి వున్నది. కుల మత భేదాలు లేకుండా... సోదర సమానత్వాన్ని ఎలుగెత్తి చాటుతూ... తమ మిత్రులకు "ఈద్ ముబారక్' తెలిపినప్పుడే 'ఈదుల్ ఫీ త్ర' పండుగ సమాజంలో చక్కని ఆరోగ్య' వంతమైన సామరస్య పూరితమైన సోదర భావాలను పెంపొందింపజేస్తుంది.

## తక్షణమే బిఆర్ఎస్ పార్టీకి, డీసీసీబీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి

**- తల్లిలాంటి బీఆర్ఎస్ పార్టీని మోసం చేయడాన్ని ప్రజలు అసహ్యించు కుంటున్నారు.**
**- నాయకులు,కార్యకర్తలు,సానుభూతి పరులు అధైర్యపడొద్దు**
**- బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**



**కొడకండ్ల,మార్చి10(అక్షరం న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం,కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి డీసీసీబీ వైస్ చైర్మన్,కొడకండ్ల ఎఫ్ఎస్ సిఎస్ చెర్మెన్ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిక్షతో గెలిచిన మీకు ఏ మాత్రం నైతికత ఉన్న ఆయా పదవుల్లో కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజల దృష్టిలో దిగజారిన తర్వాత మీకు పదవులు ఉన్నా ఒకటే ఊడిన ఒకటేనని మీ రాజకీయ దిగజారుడు తనాన్ని మండల ప్రజలందరూ గమనిస్తు న్నారన్నారు. సాధారణ కార్యకర్తగా ఉంటూ కాంట్రాక్టు పనులు చేసుకుంటున్న నీకు డీసీసీబీ వైస్ చైర్మన్ గా మరియు మండల ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ గా పదవి ఇచ్చి అందరం కలిసి గెలిపిస్తే పార్టీ నేతలను మోసం చేసి కాగ్రెస్ పార్టీ మారిన మీకు మండల ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. అభద్రత భావనతో ఉండి బిఆర్ఎస్ పార్టీని, నాయకత్వాన్ని,కార్యకర్తలను మోసం చేశారని,మీ పదవులకు ఎలాంటి ప్రమాదం లేకున్నాపార్టీని,నాయకత్వాన్ని మోసం చేసిన మీకు రానున్న రోజుల్లో ప్రజలు రాజకీయ సమాధి కడతారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మంత్రి ఒకటి కాదు రెండు కాదు100 కోట్ల రూపాయల్ని చెన్నూరూ రిజర్వాయర్ పనులు మీకు ఇప్పిస్తే పార్టీకి,కార్యకర్తలకు అండగా ఉండాల్సిన సమయంలో మీరు పార్టీ మారడం పద్ధతి కాదని రామోజీ సూచించారు. మీరు చేసిన పనులు,పదవులు కాపాడు కోవడానికి అధికార పార్టీలో చేరారని,బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పదవులకు రాజీనామా చేయకుండా వచ్చిన వారిని ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నామని, ఆర్థికంగా బలపడి రాజకీయంగా గుర్తింపు వచ్చిన తర్వాత తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని మోసం చేయడాన్ని ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. భవిష్యత్తు లో కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేయరని ఏమి గ్యారెంటీ లేదని అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ కు హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సానుభూతి పరులు ఎవరు కూడా అధైర్య పడొద్దని,పార్టీ అండదండగా ఉంటదని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజిఎస్ సభ్యులు అందె యాకయ్య,మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ పేరం రాము, జిసిసి మాజీ చెర్మెన్ అభిమాన్ గాంధీ నాయక్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్ రావు,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధు సూదన్,పట్టణ అధ్యక్షుడు మసురం వెంకట నారాయణ,సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్ కుమార్, అందె వెంకన్న,మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్, ఎండి షన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రంగనాథ్ దంపతులు..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్):** ఇటీవల వివాహ వేడుకతో ఒక్కటైన నూతన వధూవరులను వరంగల్ రేంజ్ డీఐజీ ఏవీ రంగనాథ్ దంపతులు ఆశీర్వదించారు. ప్రముఖ విద్యావేత్త, బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ కుమార్తె ధాత్రి వివాహం జరిగిన విషయం తెలిసిందే. కాగా వివాహ వేడుకకు హాజరు కాలేకపోయిన డీఐజీ రంగనాథ్ సతీసమేతంగా ఆదివారం ఖమ్మం వచ్చి కృష్ణ ఇంటికి వెళ్లారు. వివాహ వేడుక విశేషాల గురించి అడిగి తెలుసుకున్న వారు వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వేములవాడ గోపా సభ్యులు..

- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి రాజన్న ప్రసాదం అందించిన వేములవాడ గౌడ సంఘ నాయకులు



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చ్ - 10 (అక్షరం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంఘల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వేములవాడ గోపా సభ్యులు పాల్గొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని వారు శాలువాతో ఘనంగా సత్కరించి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు గౌడ కులానికి చెందిన పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర మంత్రి పదవి పొందడం తమకు గర్వకారణంగా ఉందని అన్నారు రేణుక మాత ఆశీస్సులతో మరిన్ని పదవులు ఆయన అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వేములవాడ గోపా అధ్యక్షులుదూలం సంపత్ గౌడ్ సభ్యులు పొన్నం రవిచంద్ర గౌడ్ బత్తిని ఎల్ల గౌడ్ గౌడ్డదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్‌ను కలిసిన మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 10 /అక్షరం న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని మసీదులకు మరమ్మత్తులు చేపట్టాలని పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలని. అదే విధంగా రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనీ అంతే కాకుండా నగరంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశ్రీప్ తదితరలు పాల్గొన్నారు..

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- సీపీ శ్రీనివాసులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 10 అక్షరం న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కట కట చర్యలు తప్పవనీ రామగుండం సీపీ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రామగిరి పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకటేసార్లు, రామగిరి ఎస్సై కత్రాపు సందీప్ కుమార్ లు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- మంత్రి పొంగులేటి పిలుపు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 10 /అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో నేడు మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాముని దర్శించుకుంటారని ఆ తర్వాత అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో ప్రజాదీవెన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని తాజాగా ఐదో గ్యారంటీకి సీఎం శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.

# మంథని,రామగిరి పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సీపీ

- నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు.
- రాబోయే ఎన్నికలలో ప్రజలు శాంతియుతంగా వ్యవహరించి తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలి.
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు, ఐపిఎస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 10/అక్షరం న్యూస్:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను ఆదివారం ఆకస్మిక తనిఖీ వచ్చిన సిపి కి ఏసీపీ ఎం. రమేష్,సీఐ వెంకటేశ్వర్లు లకు మొక్కను అందించి ఆహ్వాన పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,నిర్వహిస్తున్న పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు,ముఖ్య మైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాల న్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు.మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు.రాబోయే ఎన్నికల సందర్భంగా, స్వచ్ఛందంగా శాంతియుతంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘాబీవారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యం. పొల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా





పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడే చట్ట వ్యతిరేకమైన చర్యలపై, చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకోవాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, రామగిరి ఎస్ఐ సందీప్ లు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం...

**ఖమ్మం/తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాధాపురం గౌడ సంఘం ప్రముఖులు తేరాల యాదగిరి, అంతటి రాములు,కసగాని యుగంధర్,తేరాల ఉపేందర్,పచ్చిమట్ల రమేష్ కలిశారు.రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తమ సంఘం ఆధ్వర్యాన గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి-సురమాంబతల్లి, శివలింగం,నంది నూతన యంత్ర విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ఈనెల 16 నుంచి 21వతేదీ వరకు గ్రామంలో జరిగే ఉత్సవాలకు హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రకు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఇందుకు ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.



## క్షతగాత్రులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..





- మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ప్రభుత్వ విప్.

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చి - 10 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఓ రైతుకు సంబంధించిన బోర్ మోటార్, పైపులు దించుతుండగా విద్యుత్ తీగలకు పైపులు తగిలి వ్యవసాయ కూలీలకు విద్యుత్ షాక్ తగలడంతో భూమయ్య అనే కూలీ అక్కడిక్కడే మృతి చెందగా కర్నల శ్రీనివాస్, కర్నల మహేష్, పంబల రాజు లకు తీవ్రగాయాలు అయ్యాయి.. క్షతగాత్రులను వెంటనే వేములవాడ ఏరియా హాస్పిటల్ కు తరలించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరీంనగర్ లో ఒక ప్రోగ్రాంలో ఉండగా హుటాహుటిన వేములవాడ ఏరియా ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు.

కరెంట్ షాక్ తో మృతి చెందడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు...ప్రభుత్వం తరపున మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికలోపు మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి....

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు ను విస్మరించింది
- విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దేవయ్య పటేల్.. .



**ఖమ్మం /తల్లాడ మార్చి 10 (అక్షరంన్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హామీ ఇవ్వడంతో, మున్నారుకాపు సామాజిక వర్గం మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వచ్చే పార్లమెంట్ ఎన్నికలోపు,ఈనెల 12న జరిగే రాష్ట్ర క్యాబినేట్ మీటింగ్ లో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు పై స్పష్టతను ఇవ్వాలని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు సాధన దిశగా మున్నూరు కాపులను చైతన్య పరిచేందుకు 33 జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం దేవయ్య ఖమ్మం చేరుకున్నారు. ఈసందర్భంగా అసంఘం జిల్లా అధ్యక్షులు

పారా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో కలిసి కొండా దేవయ్య మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందన్నారు. ఎన్నో పర్యాయాలు ఉద్యమాలు చేసిన, పోస్టుల కార్డు ఉద్యమం చేపట్టినప్పటికి గత పాలకులు కార్పొరేషన్ ఏర్పాటు ను పేద చెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 శాతం ఉన్న బీసీ లలో 24 శాతంగా ఉండి...సుమారు 60 లక్షల జనాభా కలిగిన మున్నూరుకాపు కుల బంధావులను ఆర్థికంగా,విద్య, రాజకీయంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దేవయ్య కోరారు.మున్నూరుకాపు సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి తో పాటుగా,అభివృద్ధికి 5 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.మున్నూరు కాపు పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రతి మండలానికి వసతి గృహం ను ఏర్పాటు చేయాలని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలో మున్నూరుకాపు లకు సీటు కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్సీ కేటగిరీలో నామినేటెడ్ పోస్టులు మున్నూరు కాపులకు ఇవ్వాలని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి,వచ్చే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్పష్టతను ఇవ్వకపోతే, లక్షలాది మంది మున్నూరుకాపు కులస్థులతో హైద్రాబాద్ లో సింహగర్జన చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మున్నూరుకాపు డేవేలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్,మున్నూరుకాపు రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బండి సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టి విజయ్ కుమార్,జిల్లా కోశాధికారి జాబిసెట్టి శ్రీనివాసరావు,టౌన్ అధ్యక్షులు మదూరి పూర్ణ చందర్ రావు,జిల్లా యూత్ ప్రెసిడెంట్ పారా ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేఎంసిలో మెడికల్ సీట్ సాధించిన భాను ప్రకాష్‌కు గ్రామీణ వైద్యుల సన్మానం



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ మార్చ్ 10 అక్షరం న్యూస్:** మండలంలోని చిలకమ్మ నగర్ గ్రామంలో గ్రామీణ వైద్యుడు టి మధు. ఆ గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా పేద ప్రజలకు సేవకుడిగా ఉండేవాడు తను కష్టపడుతూ తన తనయుడిని ఉన్నత స్థాయిలో చదివించాలని తండ్రి వృత్తిలో తనయుడిని ఎంబిబిఎస్ డాక్టగా ప్రజలకు సేవ చేయాలనే పట్టుదలతో కష్టపడి చదివి ఎం బి బి ఎస్ సీట్ సాధించడం సంతోషకరం. వివరాల్లోకి వెళితే.. చిలకమ్మ నగర్ గ్రామానికి చెందిన టి మధు తనయుడు భాను ప్రకాష్ ఎంసెట్ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీట్ మొదటి స్థానంలో కేఎంసీ వరంగల్ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం సంతోషకరమని తోటి గ్రామీణ వైద్య మిత్రులు అన్నారు.ఆదివారం కొత్తగూడెం మండలం గుంజేడు దేవుడి సన్నిధిలో గ్రామీణ వైద్య మిత్రులు భాను ప్రకాష్ను సన్మానించారు. భాను ప్రకాష్ డాక్టర్ వృత్తి ఎంచుకున్నందుకు సంతోషకరమని పేద ప్రజలకు మరింత వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకొని తల్లి తండ్రి పేరు నిలబెట్టాలని గ్రామీణ వైద్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల జిల్లా నాయకుడు ఏ వెంకటనారాయణ, కే పిచ్చిరెడ్డి, గ్రామీణ వైద్యుల డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్, డివిజన్ నాయకులు కే వెంకన్న రామన్న, మండల అధ్యక్షులు గులాంబాబా, మండల కార్యదర్శి రాజు, అంకుశవాలి ఇబ్రహీం, జానీ మియా, భద్రయ్య, అనిల్, యాకుబ్ అలీ, యాకయ్య, లతీఫ్ కెన్ చారి, కుమారస్వామి వీరన్న ఈశ్వర్ వైద్య మిత్రులు పాల్గొన్నారు

## సీఎం చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం రిపేర్ చేయించి నీళ్లు ఇవ్వు..

- పొలాలు ఎండిపోతే బోనస్ ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నాడు: కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి10 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల బీ.ఆర్.ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి కేటీఆర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు తుమ్మిడి,బమ్మిడి చేసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సీఎం నువ్వు మొగినివైతే ఇవ్వాళ జివో తీసి రైతులకు,పెంచిన పెన్షన్లు, రైతు బందు 500 బోనస్ ఇవ్వు.పార్లమెంట్ ఎన్నికలు అయ్యాకా కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిన బిజెపిలో చేరుతాడు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదు అని బిజెపికి వత్తాసు పలుకుతున్నాడు.ఇపుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ కాదు సగం బిజెపి సగం కాంగ్రెస్ పార్టీ.బండి సంజయ్ నీ ఐదు సంవత్సరాలు ఎట్లా బరించినారో కానీ అతను మాత్రం కరీంనగర్ కు గుది బండ సంజయ్.గంభీరావుపేట కు 24 గంటల నీళ్లు ఉండాలని కెసిఆర్ చిరకాల కోరిక,ఎగువ మానేరు నర్మాల ప్రాజెక్ట్ లో నిత్యం నీళ్లు ఉండేవి ఇప్పుడు అందులో నీళ్లు ఉన్నాయా.ఎర్రటి ఎండల్లో కూడా కాళేశ్వరం లో రోజుకు ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలువుతున్నయి.కెసిఆర్ సీఎం అయితే అవి ఒడిసి పట్టి నీళ్లు ఎత్తిపోసెల ఇంజనీర్లు కృషి చేశారు.సీఎం చిత్త శుద్ధి ఉంటే కాళేశ్వరం రిపేర్ చేపించి నీళ్లు ఇవ్వు.ప్రజా సమస్యలు కొరకు గొంతు విప్పుతాం కాంగ్రెస్ పార్టీ భరతం పాడుతాం.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి చేయకుంటే ప్రజలు మి వీపులు పగలగొడుతారు.కరీంనగర్ పార్లమెంటు కథన భేరి సభ పై కుట్రలు పన్నుతున్నారు. పొలాలు ఎండి పోతే బోనస్ ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నాడు ఎండిన పంటలకు 10 వేలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అన్ని గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే జీపీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి..

- హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 10/అక్షరం న్యూస్:** గత పది సంవత్సరాలలో బారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పారదర్శకత జవాబుదారీతనం కలిగిన ప్రజాపాలనను తెలంగాణరాష్ట్రంలోని నిరుపేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజల చేత ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్యాలయాలల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల బదిలీ చేపట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..నాలుగు సంవత్సరాల ప్రోహిబిషనరీ పీరియడ్ ముగిసి రెగ్యులరైజ్ కాబడిన పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రోహెబెషనరీ కాలాన్ని వారి సర్వీస్ బుకులల్లో పరిగణలోకి తీసుకోవాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనన్నారు.కానీ ఈ భాద్యతను కొందరు అధికారులు విస్మరించడం పట్ల ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.అంతేకాకుండా "పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలి" అనే నిబంధన వున్నా కూడా జిల్లాలో 90శాతం మంది వారి విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలకు షటిల్ సర్వీస్ లు చేస్తూ సమయపాలన పాటించకపోవడం ఇదంతా బహిరంగానే జరుగుతున్నా డీపీఓ డీఎల్పీఓ, ఎంపీఓ,ఎంపీడీవో ప్రత్యేకాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో? ఒక్కసారి జిల్లా ఉన్నతాధికారులు ఆలోచించాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్యదర్శులు ఇష్టం వచ్చినప్పుడు రావడం ఇష్టం వచ్చినప్పుడు వెళ్లిపోవడం జరుగుతుందని విధుల పట్ల నిర్లక్ష్యం ఉన్న పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రపతి నిలయంలో ఘనంగా మహిళా బహుభాషా కవి సమ్మేళనం

- భద్రాచలం వాసి శ్రీమతి సోంపాక సీత ప్రముఖ రచయిత కు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 10 /అక్షరం న్యూస్ :** మహిళా దినోత్సవ సంబరాలలో భాగంగా 10 మూడు 24 ఉదయం 10 గంటలకు అక్షర యాన్ వుమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు లోని రాష్ట్రపతి నిలయంలో ఘనంగా మహిళా బహుభాషా కవి సమ్మేళనం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సభ్యురాలు మరియు భద్రాచలానికి చెందిన ప్రముఖ కవయిత్రి శ్రీమతి సోంపాక సీత పాల్గొని తమ కవితా గానాన్ని ఆలపించారు. సంబంధిత అధికారులు పర్యావరణ స్ఫూర్తి నింపే విధంగా సిరా క్ పాట్ విత్ ప్లాంట్లను కవయిత్రులకు బహుకరించారు. పూర్తి క్రమశిక్షణ యుతంగా నిర్వహించబడుతూ రాష్ట్రపతి నిలయాన్ని సందర్శింపజేయడంతో ఇది ఆహుతులను ఎంతగానో ఆనందపరిచింది. కాగా ఇలాంటి ప్రత్యేకమైన ప్రోగ్రాం కి ఆహ్వానం అందుకుని సన్మానింపబడినందుకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు మరియు భద్రాచలం తెలంగాణ సాహితీ బాక్సులు మరియు పలువురు సాహిత్య అభిమానులు కవయిత్రి సోంపాక సీతకు తమ శుభాభినందనలను తెలియజేశారు. శుభాభినందనలు తెలియజేసిన వారిలో ఆల్ పెన్షనర్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు. కోశాధికారి డి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. నాయకులు టీవీ చలం. బిజెఎల్‌పి దాస్. వై మంగయ్య. పలువురు పెన్షనర్లు అభినందనలను తెలియజేస్తున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

- స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మాతృ మూర్తి సావిత్రిబాయి పూలే
- బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 10 అక్షరం న్యూస్:** స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మాతృ మూర్తి సావిత్రీబాయి పూలే కుల మతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపిన మానవి అని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపా ధ్యాయుని.. ఎన్ని అవరోధాలను ఆటంకాలను ఎదుర్కొంటూ ముందడుగు వేసిన సృజన శీలి...
ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాథ, అక్రమ సంతానాన్ని బిడ్డలుగా ఆదరించిన సామాజిక విప్లవ మాతృమూర్తి...కరువు కాలాన జోలెపట్టి విరాళాలు సేకరించి ఆదుకున్న నిబద్ధత కలిగిన మహిళ...
ప్లేగు వ్యాధిగ్రస్తులపై వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన సమాజ సేవకురాలు..తొలి మహిళా సంఘసంస్కారిణి. తొలి మహిళ ఉపాధ్యాయురాలు.. సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య మూర్తి.. విద్యా సిరి అక్షర జననీ. అమ్మా సావిత్రిబాయి పూలే కీ వర్ధంతి సందర్భంగా ఇవే మా అక్షర లక్షల నీరాజనాలు అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ కోశాదికారి పులిపాక బోంద్యాలు, కల్వచర్ల గ్రామ మాజీ ఉపసర్పంచి ముచ్చుకుర్తి శ్రీనివాస్, జాపతి శేఖర్, సైండ్ల సత్యం, బొంకూరి పోచం, రొడ్డ సంపత్, కన్నూరి సంపత్ ఆసం రాజు దండే వేణు ఓడితెల శ్రీనివాస్ మెట్టు ప్రభాకర్ ఇరుగురాల సంపత్ ఇరుగురాల సాగర్ బోంకురి రమేశ్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత..కోరుకంటి మల్లయ్యకు ఘనంగా నివాళులు



- స్ఫూర్తిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే చందర్.
- దుఃఖంలో కూడా తండ్రి నేత్రాలు దానం చేసిన ఆదర్శ నాయకుడు.
- సంస్మరణ సభలో కొనియాడిన సింగరేణి జీఎం, పలువురు నాయకులు
- మాజీ ఎమ్మెల్యేకు సదాశయ అభినందన పత్రం ఆలోచింపజేసిన కళాకారుల పాటలు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 10/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,,జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మాజీ ఎమ్మెల్యే చందర్,మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి, తండ్రి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ లో నేత్రదాత మల్లయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ను అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని సింగరేణి జియం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ అందజేశారు. తండ్రి నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించిన మాజీ ఎమ్మెల్యే చందర్ ఆదర్శ నాయకుడని జీఎం కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ... తన తండ్రిని కోల్పోవడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికినంత కాలం ఎవరి మనసొప్పించని మా నాన్న, మరణించిన తర్వాత కూడా మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడం పట్ల వారి ఆత్మ శాంతి చేరుతుందని భావిస్తుంట్లు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే చందర్ ను స్ఫూర్తిగా తీసుకుని, అందరూ నేత్రదానం చేయడానికి అపోహలు వీడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమానికి ముందు నేత్రదాత మల్లయ్యకు రెండు నిమిషాలు మౌనం వహించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేత్రదాత గొప్పతనం, నేత్రదానంపై కుటుంబం తీసుకున్న ఆదర్శ నిర్ణయంపై కళాకారులు పాడిన పాటలు అందరిని ఆలోచింపజేశాయి.ముఖ్యంగా నేత్రదాత ను స్మరిస్తూ ఆలపించిన గేయాలకు సభలో పలువురు కంటతడి పెట్టారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు చంద్రమౌళి, కే.ఎస్.వాసు,భీష్మాచారి, రాజమౌళి, దేవి లక్ష్మీనర్సయ్య, సుధాకర్ రావు, వేణు, మల్లేశంతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి గోపాల్ రావు, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దాయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.




# వైస్ చైర్మన్ ఎన్నికలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల మీడియా సమావేశం..

- వెన్నుపోటుదారులారా ఖబర్దార్.
- బిఆర్ఎస్ పార్టీని మోసం చేసింది మీరే.
- మా నాయకుడిని విమర్శించే హక్కు మీకు లేదు.
- బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన వేములవాడ కౌన్సిలర్లపై.. మండిపడ్డ బీఆర్ఎస్ నేతలు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 10 (అక్షరం న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీని మోసం చేసి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి వెన్నుపోటు పొడిచిన మీరు నిన్నటి రోజున ప్రెస్ మీట్ లో సస్పెండ్ కాబడిన కౌన్సిలర్లకు మా పార్టీని, మా పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుని విమర్శించే స్థాయి మీకు లేదు.
ముందుగా 3వ వార్డు కౌన్సిలర్, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ నీ వల్లే పార్టీకి దుస్థితి పట్టింది... జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీకి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు వేయమని ఎంతమందికి చెప్పారో మాకు తెలుసు... పార్టీ ద్వారా కౌన్సిలర్ గా గెలిచి పార్టీకి ఇలాంటి ద్రోహం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అయ్యా ప్రభుత్వ విప్ గారు సస్పెండ్ చేసిన కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొని మీ పార్టీని మరింత అభివృద్ధి చేసుకోండి మాకు అభ్యంతరం ఏం లేదు... మా పార్టీని ఏ విధంగా ముందుకు నడపాలో మాకు తెలుసు... మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో వారి వ్యక్తిగత స్వలాభం కోసం ఓటు వేసిన ఘనత మీకే చెల్లిందన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో కన్నతల్లి లాంటి పార్టీకి విరుద్ధంగా ఓటు వేసి మీడియా ముందు పార్టీని, పార్టీ నాయకుడిని విమర్శించడం ఎంతవరకు సమంజసం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం... మా నాయకుడు కోనారవుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన వాసి... పేద ప్రజలకు ఉచిత వైద్యం పేరిట గ్రామ ప్రజలకు సేవలు చేశారు. అంతేకాకుండా ఎన్నో అభివృద్ధి పనులు కూడా చేశారు. అలాంటి నాయకుడిని పట్టుకొని స్థానికుడు కాదని అనడం సరికాదన్నారు. నిజమైన పారాషూట్ నాయకుడివి నువ్వే..... నువ్వు ఎక్కడో కొడిమ్యాల మండలం చొప్పదండి నియోజకవర్గం నుండి వచ్చి బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చి ఇక్కడ కౌన్సిలర్ గా పార్టీ పేరు మీద గెలిచి ఎంత అభివృద్ధి చేశావో వార్డు ప్రజలకు, ఒక వార్డు వాసిగా మాకు తెలుసు.... మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు గారి ఫోటో పెట్టలేదని మాట్లాడారు... మరి గతంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు గారి ఫోటో మీరెన్నిసార్లు పెట్టారో... ఆత్మ విమర్శ చేసుకోవాలి మీరే. అనంతరం 4వ వార్డు కౌన్సిలర్ మారం కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ అభ్యర్థిగా నన్ను ప్రకటించింది... మా పార్టీ విప్ ద్వారా గత నెల ఫిబ్రవరి 12 వైస్ చైర్మన్ ఎన్నికలు ఉంటాయని అందరూ ఓటు వేయగలరని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అందరికీ విప్ జారీ చేయడం జరిగింది. కానీ ఎన్నికలు జరగకుండా వాయిదా వేయడానికి నువ్వు ఎన్ని ప్రయత్నాలు చేశావో... ప్రభుత్వ విప్ గారు ఆది శ్రీనివాస్ వద్దకు నువ్వే ఎన్నిసార్లు వెళ్లి ప్రాధేయపడ్డావో... ప్రజలకు కూడా తెలుసు.... మొన్న జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి పార్టీకి ద్రోహం చేశారు.. పార్టీ కి నమ్మకద్రోహం చేసిన కౌన్సిలర్లను సస్పెండ్ చేస్తే... దానికి మీరు తలవంచుకోవాల్సింది పోయి... దేవుడు లాంటి మా ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుని విమర్శిస్తారా... మరోసారి మా నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదన్నారు... ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్ కౌన్సిలర్లు సిరిగిరి రామచందర్, గోలి మహేష్, జోగిని శంకర్, నరాల శేఖర్, నాయకులు గన్నమనేని రామారావు, పోతు అనిల్ కుమార్, వాసాల శ్రీనివాస్, పర్వేజ్, హింగే కుమార్, లిక్కడి మహేందర్, రవిచంద్ర గౌడ్, సందీప్, ప్రేమ్ చారి, చిన్న జడల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఇక్కడ కోరి కొలిస్తే కోరిక తీరినట్లే....



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ :** గో గోవింద కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో రద్దిగా మారుతున్నది.మాఘ బహుళ అమావాస్యను పురస్కరించుకొని ఈరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో సాలగ్రామ మూర్తి కి విశేష అభిషేకం తధనంతరం మహాలక్ష్మీ హెూమాన్ని ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇక్కడ కొలువై ఉన్న స్వామి సాక్షాత్తు లక్ష్మీనారసింహుడు ప్రసాధించిన సాలగ్రామ మూర్తి కావడం అలానే ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు నెరవేరడంతో వివిధ ప్రాంతాలనుండి ప్రతి నిత్యం వందల సంఖ్యలో భక్తులు రావడం ముడుపులు కట్టి పూజలు చేయడం జరుగుతున్నది. అలానే భద్రాచలం పట్టణానికి చెందిన తనూజా బేగం గతం లో ఉద్యోగం నోటిఫికేషన్ వచ్చినప్పుడు సాలగ్రామమూర్తి కి ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరతాయని ఆనోటా ఈనోటా విని తమ కుటుంబం తో వచ్చి ముడుపులు కట్టి పూజలు చేసుకోవడం జరిగినది. ఈమధ్య వచ్చిన రిజల్ట్స్ లో ఒకేసారి నాలుగు ఉద్యోగాలలో ఉత్తీర్ణత సాధించడం తో పాటు లెక్చరర్ గా జాయిన్ అవ్వడం జరిగినది కల్పవృక్ష నారసింహ స్వామి మహిమ వల్లనే మాబిడ్డ ఒకేసారి నాలుగు ఉద్యోగాలలో ఉత్తీర్ణత సాధించిందని కుటుంబ సభ్యులు ఆనందం తో మళ్ళీ దర్శనం కొరకు రావడం జరిగినది.
అలానే ఇక్కడ ధర్మబద్ద మైన కోరికలు తప్పనిసరిగా నెరవేరుతుండడంతో ప్రతి రోజు వందల సంఖ్యలో ముడుపులు కడుతుంటారని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు రామదర్శనం తో పాటు కల్పవృక్ష నరసింహ స్వామిని దర్శించి తరిస్తున్నారు.